షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 332 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 18 అక్టోబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 332 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 18 October 2024 PAGES : 8 PRICE : 5/-

## కొత్త సీజేఐగా సంజీవ్ ఖన్నా?



- జస్టిస్ సంజీవ్ ఖన్నాకు రెండు దశాబ్దాల జుడిషియల్ అనుభవం
- మరో నెల రోజుల్లో కొత్త చీఫ్ జస్టిస్ రాబోతున్నారు.
- నవంబర్ 10, 2024న ముగియనున్న ప్రస్తుత సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ పదవీ కాలం
- తదుపరి సీజేఐగా సీనియర్ జడ్జి అయిన జస్టిస్ సంజీవ ఖన్నా పేరుని కేంద్రానికి సూచించిన డివై చంద్రచూడ్

## ఈ రాష్ట్రాల్లో త్వరలో గవర్నర్ల బదిలీలు



- అక్టోబర్, నవంబర్ నెలల్లో పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల గవర్నర్లను బదిలీ చేసే అవకాశం
- మూడు నుంచి ఐదు సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న రాష్ట్రాల గవర్నర్‌లను బదిలీలు చేయాలని నిర్ణయం
- ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, కేరళ, జమ్మూ కాశ్మీర్, కేంద్ర పాలిత ప్రాంతాలల్లో గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు మారే అవకాశం



## వైసీపీ నాయకులను వేధించడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుంది


- సమస్యల నుంచి తప్పుకోవడానికే వైసీపీ నాయకులపై అక్రమ కేసులు
- వైసీపీ నాయకులు స్వేచ్ఛగా తిరుగకుండా ఆటంకాలు కలిగిస్తున్నారు
- ప్రభుత్వం వైసీపీ నాయకులు ఏం చేసినా వైసీపీ నాయకులు బెదిరిపోరు
- కళ్లు మూసుకుని, తెరుచుకునే లోగా ఎన్నికలు వస్తాయని గుర్తించుకోవాలి
- వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి

**అమరావతి**

మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి ఘటనలో వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి పోలీసుల విచారణకు హాజరయ్యారు. మంగళగిరి పోలీస్ స్టేషన్‌లో ఆయనను పోలీసులు విచారించారు. ఆ తర్వాత పోలీసుల దర్యాప్తు, టీడీపీ కార్యాలయం దాడి ఘటనపై సజ్జల సంచలన వ్యాఖ్యలు చేశారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో తమ పార్టీ నేతలను పోలీసులు వేధిస్తున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమం, పరిపాలన గురించి వదిలేశారన్నారు. వైసీపీ నాయకులను వేధించడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. వైసీపీ నేతలను - మిగతా 2లో

# అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్రంలో భారీ వర్షాలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- పరిస్థితులను ముఖ్యమంత్రికి వివరించిన ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు
- సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి ప్రవాహాలు, చెరువులు, వాగుల పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలి
- ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తుకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



**అమరావతి**

రాష్ట్రంలో భారీ వర్షాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులతో గురువారం ఉదయం సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత పరిస్థితిని ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల కలెక్టర్లు ముఖ్యమంత్రికి వివరించారు. ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడినట్లు జిల్లాల అధికారులు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి ప్రవాహాలు, చెరువులు, వాగుల పరిస్థితిపై అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రవాహాలు, నీటి నిర్వహణ చర్యలను ఇరిగేషన్ అధికారులు వివరించారు. ఈ రోజు కూడా భారీ వర్షాలు ఉంటాయనే హెచ్చరిక నేపథ్యంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు కలెక్టర్లు, అధికారులకు సూచించారు. కాగా నెల్లూరు జిల్లా, ఉదయగిరి నియోజకవర్గంలో గత మూడు - మిగతా 2లో



## తీరం దాటిన వాయుగండం

- తమిళనాడు, కర్ణాటకలో జోరు వానలు
- నెల్లూరు జిల్లా తడ వద్ద తీరందాటిన వాయుగుండం అల్పపీడనంగా కొనసాగుతోంది.
- దక్షిణ కోస్తా రాయలసీమ, ఉత్తర తమిళనాడులో భారీ వర్షాలు
- 55 కిలోమీటర్ల వేగంతో గాలులు
- దాదాపు 22 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం తీరం దాటింది

## ఏపీలో రిపోర్టు చేసిన నలుగురు ఐఏఎస్ అధికారులు

ఏపీకి కేటాయించినా ఇంకా తెలంగాణలోనే కొనసాగుతున్న ఐఏఎస్ లు

ఏపీకి వెళ్లాలంటూ ఇటీవల డీవోపీటీ ఆదేశాలు

క్యాట్ లోనూ, తెలంగాణ హైకోర్టులోనూ ఐఏఎస్ లకు నిరాశ

నిన్న సాయంత్రం తెలంగాణ నుంచి రిలీవ్ అయిన అధికారులు

నేడు ఏపీ సీఎస్ కు రిపోర్టు చేసిన రొనాల్డ్ రాస్, ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్

2



## తమిళనాడు స్థిరాభివృద్ధికి ఎంజీఆర్ బలమైన పునాది

నేను ఆరాధించే గొప్ప నాయకుడు ఎంజీఆర్

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

నేడు అన్నాడీఎంకే 53వ వార్షికోత్సవం

ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికగా పార్టీ శ్రేణులకు పవన్ శుభాకాంక్షలు

మరోసారి ఎంజీఆర్‌పై తన అభిమానాన్ని చాటుకున్న జనసేనాని

ఎంజీఆర్ పేదల అభ్యున్నతికి కట్టుబడ్డ మహానేత అంటూ పవన్ ప్రశంస



**అమరావతి**

తమిళనాడు సుస్థిరాభివృద్ధికి ఎంజీ రామచంద్రన్(ఎంజీఆర్) గొప్ప పునాది వేశారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. అన్నాడీఎంకే పార్టీ ఆవిర్భావ దినోస్తవం సందర్భంగా ట్విట్టర్ వేదిక ద్వారా జనసేన తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఎంజీఆర్ పార్టీని స్థాపించి పేదలు, అన్నార్థులకు సాయం చేశారని, ఆయన పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు. ప్రజల అవసరాలను గుర్తించడంతో పాటు భావితరాల బాగు కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని వెల్లడించారు. ప్రజలకు సేవ చేయడంలో ఎంజీఆర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకున్నానని అన్నారు. ఎంజీఆర్ వారసత్వాన్ని జయలలిత విజయవంతంగా కొనసాగించారని తెలిపారు. తమిళనాడు ప్రజలకు సేవ చేయడం, ఎంజీఆర్ ఆశయాలను నెరవేర్చడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం , రాష్ట్రాన్ని అభివృద్ధి , సంక్షేమంలో ఉన్నత శిఖరాల వైపు పార్టీని నడిపించాలని కోరారు. తమిళ భాష, సంస్కృతి పట్ల - మిగతా 2లో



## అమెరికాలో ఐటీ సినర్జీ సదస్సుకు మంత్రి నారా లోకేశ్

- అమెరికా పర్యటనకు వెళుతున్న మంత్రి లోకేశ్
- ఈ నెల 25న శాన్ ఫ్రాన్సిస్కోలో ఐటీ సదస్సు
- లోకేశ్ వెంట అమెరికా వెళుతున్న ఉన్నతాధికారుల బృందం

**అమరావతి**

ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటనకు వెళుతున్నారు. ఈ నెల 25న శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో - మిగతా 2లో

# సంక్షేమ పథకాలన్నీ నిర్వీర్యం



- కూటమి ప్రభుత్వంలో పోలీసులు దొంగ కేసులకే పరిమితం
- నియోజకవర్గానికో 10 పేకాట క్లబ్బులు
- దేశంలో అత్యంత బలమైన పార్టీగా వైస్సార్‌సీపీ తయారవ్వాలి
- వైఎస్సార్‌సీపీ వర్క్‌షాపులో ఆ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి
- నాలుగు నెలల్లో ఇంతటి అధ్వాన్నమైన పాలన ఎప్పుడూ చూసి ఉండం
- మనం చేసిన మంచి పనులను ప్రజలు గుర్తిస్తారు
- అధికారం ఈరోజు ఉండొచ్చు.. లేకపోవచ్చు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి

**అమరావతి**

దేశంలోనే అత్యంత బలమైన పార్టీగా వైఎస్సార్‌సీపీ తయారవ్వాలని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలతో గురువారం నిర్వహించిన వర్క్‌షాపులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. నాలుగు నెలల్లో ఇంతటి అధ్వాన్నమైన పాలన ఎప్పుడూ చూసి ఉండమని వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఇలాంటి - మిగతా 2లో

# తమిళనాడు స్థిరాభివృద్ధికి ఎంజీఆర్ బలమైన పునాది

-మొదటిపేజీ తరువాయి

నాకున్న గౌరవం, తమిళుల అలుపెరగని పోరాట పటిమంటే నాకు ఎప్పటినుంచో గౌరవమని అన్నారు. "ఏఐఏడీఎంకే పార్టీ నాయకత్వానికి, సభ్యులకు, మద్దతుదారులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. అక్టోబరు 17, 1972న 'పురట్చి తలైవర్' తిరు ఎంజీ రామచంద్రన్ ద్వారా పార్టీ స్థాపించబడింది. తమిళనాడులో అన్నాడీఎంకే శరవేగంగా బలీయమైన రాజకీయ శక్తిగా అవతరించింది. నేను అత్యంత గౌరవంగా భావించే నాయకుడు ఎంజీఆర్. పేదల అభ్యున్నతికి కట్టుబడి, ఎవరూ ఆకలితో ఉండకూడదని, ప్రతి వ్యక్తికి గౌరవంగా జీవించే హక్కు ఉందని భరోసా ఇచ్చిన మహానీయుడు. ఎంజీఆర్‌ను అందరిలో ప్రత్యేకంగా ఉంచేది ఆయన దూరదృష్టిగల పాలనే. అభివృద్ధితో సంక్షేమాన్ని సమతుల్యం చేయాలనే అతని నమ్మకం తమిళనాడును దేశంలోని అత్యంత సంపన్న రాష్ట్రాలలో ఒకటిగా మార్చింది. ఎంజీఆర్ నాయకత్వ ప్రధాన లక్షణం కేవలం తక్షణ అవసరాలను తీర్చడం మాత్రమే కాదు, స్థిరమైన పురోగతికి బలమైన



పునాది వేయడం. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి రెండింటికీ ఆయన నిబద్ధత శాశ్వత వారసత్వంగా మిగిలిపోయింది. ఇది వ్యక్తిగతంగా నాకు స్ఫూర్తినిస్తూనే ఉంది. అసాధారణమైన నాయకత్వంతో ఎంజీఆర్ దార్శనికతను ముందుకు తీసుకెళ్లిన 'పురట్చి తలైవి' జయలలిత ఈ వారసత్వాన్ని మరింత సుస్థిరం చేశారు. ఆమె పరిపాలన ఎంజీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా ప్రజలలో 'అమ్మ'గా శాశ్వతమైన గౌరవాన్ని పొందింది. పొరుగు రాష్ట్రాలతో సామరస్యపూర్వక సంబంధాలను పెంపొందించడంలో ఆమె చేసిన కృషి అభినందనీయం. తెలుగు భాష పట్ల ఆమెకున్న గౌరవం ప్రశంసనీయం. తమిళనాడు ముఖ్యమంత్రిగా పురట్చి తలైవి సెల్వి జయలలిత మరణ సమయంలో, ఆ తర్వాత ఏఐఏడీఎంకే ప్రభుత్వాన్ని సమర్థంగా నడిపించిన వారు ఆమె అడుగుజాడల్లో నిజాయితీగా నడుస్తున్నారు. జనసేన పార్టీ తరఫున ఈ ముఖ్యమైన సందర్భంగా అన్నాడీఎంకేకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. తమిళనాడు ప్రజలకు సేవ చేయడం, ఎంజీఆర్ ఆశయాలను నెరవేర్చడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, రాష్ట్రాన్ని అభివృద్ధి, శ్రేయస్సు ఉన్నత శిఖరాల వైపు నడిపించడం వంటి వారసత్వాన్ని పార్టీ కొనసాగించాలని నేను కోరుకుంటున్నాను. తమిళ భాష, సంస్కృతి పట్ల నాకు ప్రత్యేక గౌరవం ఉంది. తమిళుల అలుపెరగని పోరాట పటిమపై కూడా నాకు ఎప్పటినుంచో గౌరవం. ఈ సందర్భంగా తిరువళ్లువర్ ఆత్మ సిద్ధులు, సాధువులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని జనసేనాని తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# తీరం దాటిన వాయుగుండం

**నెల్లూరు. :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఈ ఉదయం(గురువారం అక్టోబర్ 17న) తీరం దాటింది. నెల్లూరు జిల్లా తడ వద్ద తీరందాటిన వాయుగుండం అల్పపీడనంగా కొనసాగుతోంది. దాదాపు 22 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం తీరం దాటిందని అధికారులు చెబుతున్నారు. వాయుగుండం తీరం దాటినందున దక్షిణ కోస్తా రాయలసీమ, ఉత్తర తమిళనాడులో భారీ వర్షాలు పడుతున్నాయి. 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. 3రోజులుగా దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమలోని కొన్ని జిల్లాలు, తమిళనాడులోను పదికిపైగా జిల్లాల్లో విపరీతమైన వర్షాలు పడ్డాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ముందస్తు జాగ్రత్తగా లోతట్టుప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జన జీవనం స్తంభించింపోయింది. ఇప్పుడు వాయుగుండం అల్పపీడనంగా మారుతున్న టైంలో ఐదు జిల్లాల్లో ఆకస్మిక వర్షాలతో వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు ఈ ప్రమాదం పొంచి ఉందని చెబుతున్నారు. కృష్ణపట్నం, వాడరేవు, నిజాంపట్నం, మచిలీపట్నం పోర్టుల వద్ద పరిస్థితి అల్లకల్లోలంగా ఉంది. సముద్ర ముందుకొస్తోంది. ఈ పోర్టుల వద్ద మూడో నంబరు ప్రమాద హెచ్చరికొ కానసాగుతోంది.

తమిళనాడు, కర్ణాటకలో జోరు వానలు

వాయుగుండం బలహీన పడి అల్పపీడనంగా మారడంతో అధికారులు చెన్నై సహా 4 జిల్లాలకు జారీ చేసిన రెడ్ అలర్ట్ ఉపసంహరించుకున్నారు. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం,



చెంగల్‌పట్టులో అతి భారీ వర్షాలు మాత్రం కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. గత రెండు రోజులుగా ఈ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిశాయి. అందుకే ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటిచారు. బెంగళూరులో కూడా రెండు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలు కారణంగా న్యూజిలాండ్, ఇండియా మధ్య జరగాల్సిన మొదటి టెస్టు మ్యాచ్ తొలి రోజు ఆటను రద్దు చేశారు. కనీసం టాస్ వేయకుండానే ఆటను రద్దు చేశారు. ఇవాళ వర్షం కాస్త తగ్గుముఖం పట్టినందు వల్ల పిచ్‌ను అవుట్ ఫీల్డ్‌ను పరిశీలించి ఓ నిర్ణయం తీసుకోనున్నారు.

ఇంకా పొంచి వాయుగండాలు

అక్టోబర్‌లోనే మరో రెండు అల్పపీడనాలు ఏర్పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖాధికారులు అంచనా వేస్తున్నారు. ఈనెల 21న తూర్పు మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది 24 వ తేదీ నాటికి ఒడిశా తీరానికి చేరుకుంటుంది. ఇది తుపానుగా బలపడితే బంగ్లాదేశ్ వద్ద తీరం దాటవచ్చుని చెబుతున్నారు. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడే మరో ఉపరితల ఆవర్తనం 26 నాటికి బంగాళాఖాతంలో వాయుగుండంగా మార వచ్చునే అంచనా ఉంది. ఈ రెండింటి ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై ఉండకపోవచ్చని చెబుతున్నారు. మరోవైపు కోనసీమ జిల్లాలోని అల్లవరం మండలం ఓడలరేవు ఓఎన్జీసీ న్యూ టెర్మినల్ ప్రమాదంలో పడింది. ఓఎన్జీసీ న్యూ టెర్మినల్ కాంపౌండ్ గోడను దాటి టెర్మినల్ వరకు సముద్రపు నీరు చేరుకోవడంతో ఓడలరేవు ప్రజలు కలవరానికి గురవుతున్నారు. ఇప్పటికే టెర్మినల్ సముద్రం వైపు ఉన్న రోడ్డు పూర్తిగా రాకాసి అలలకు ధ్వంసం కాగా ఇదే పరిస్థితి కొనసాగితే టెర్మినల్ కాంపౌండ్ వాల్ కూడా నాశనమయ్యే పరిస్థితి లేకపోలేదని స్థానికులు చెబుతున్నారు. గతంలో ఈ ఓఎన్జీసీ టెర్మినల్‌కు చుట్టూ నిర్మించిన రోడ్డు సముద్రం వైపున పూర్తిగా కోతకు గురైంది. జియోట్యూబ్ పద్ధతిలో ఇక్కడ సముద్రకోత నివారణ చర్యలు తాతాలికంగా చేపట్టారు ఓఎన్జీసీ అధికారులు. అయితే అది శాశ్వత ప్రాతిపదికన చేపట్టకపోగా కొంతమేరకు ఈ జియోట్యూబ్ పద్ధతిలో రాళ్లు ఏర్పాటు చేయడంతో అది కూడా ధ్వసం అయ్యింది. ఇప్పుడు సముద్రం మరింత ముందుకు వచ్చి ఏకంగా సముద్రపు నీరు టెర్మినల్‌లోకి వెళ్లే పరిస్థితి తలెత్తింది. ఓడలరేవు ప్రజలు ఓఎన్జీసీ తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఓడలరేవు తీరానికి శాస్వత ప్రాతిపదికన కోత నివారణ చర్యలు చేపట్టాలని, లేకుంటే ఓడలరేవు గ్రామ ఉనికికే ప్రమాదం వాటిల్లే లేకపోలేదని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# సంక్షేమ పథకాలన్నీ నిర్వీర్యం

-మొదటిపేజీ తరువాయి

సమయంలో మనం చేసిన మంచి పనులను ప్రజలు గుర్తిస్తారని చెప్పారు. అధికారం ఈరోజు ఉండొచ్చు.. లేకపోవచ్చు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలన్నారు. అధికారం కోసం చంద్రబాబు అబద్ధాలకు రెక్కలు కట్టారని పేర్కొన్నారు. ప్రస్తుతం టీడీపీ నేతలు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితులు లేవన్నారు. 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తగిన సమయం ఉంటుంది. పార్టీని మరింత పటిష్టం చేయడానికి మంచి అవకాశం ఉంది. ప్రతిపక్షంగా, అధికారంలోనూ, మళ్లీ ఇప్పుడు ప్రతిపక్షంగా పార్టీ కొనసాగుతోంది. 15 ఏళ్లలో పార్టీ ప్రస్థానం ముందుకు సాగింది. కాకపోతే మనం ఆర్గనైజ్డ్‌గా యుద్ధం చేస్తున్నామా? లేదా? అన్నది చాలా ముఖ్యం. పార్టీ వ్యవస్థీకతంగా ముందుకు సాగితేనే అది మంచి ఫలితాలను ఇస్తుంది. అప్పుడే మనం రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ ఎఫెక్టివ్‌గా ఉంటాం.

జమిలి అంటున్నారు.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆర్గనైజ్డ్‌గా ఉంటే మన సన్నద్ధంగా ఉంటాం. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లాల వరకూ కమిటీలు ఎలా ఉన్నాయి? అన్నదానిపై పరిశీలన, అవగాహన పెంచుకోవాలి. ఇంత దారుణమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూసి ఉండం. నాలుగు నెలల్లోనే ఈ ప్రభుత్వం వద్దు బాబు అని ప్రజలు చెప్పే పరిస్థితి నెలకొంది. నేనెప్పుడూ ఇలాంటి ప్రభుత్వాన్ని ఎక్కడా చూడలేదు. ప్రభుత్వం ఎలా విఫలమైందో నాకన్నా.. నాయకులుగా మీరే చెప్తారు. ఇప్పటికీ మనం ప్రతి ఇంటికీ సగర్వంగా వెళ్లగలం. ఎన్నికల మేనిఫెస్టోకు అర్థం తీసుకువచ్చిన పార్టీ మనది. బడ్జెట్‌తోపాటే మనం పథకాలు అమలు చేసే తేదీలతో సంక్షేమ క్యాలెండర్ రిలీజ్ చేసేవాళ్లం. ఇంతకుముందెన్నడూ ఇలా జరగలేదు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక బడ్జెట్‌ను కూడా ప్రవేశపెట్టలేకపోతున్నారు. ఎన్నికలప్పుడు ప్రచారంలో వారిలా మనం అబద్ధాలు చెప్పలేకపోయాం. ప్రతిపక్షంలో కూర్చోవడానికైనా మనం వెనకాడం కాని, అబద్ధాలు చెప్పలేం. నేను ఈ మాటలు చెప్తే ఎవ్వరికీ నచ్చకపోవచ్చు. విలువలు, విశ్వసనీయ అనే పదాలకు అర్థం ఉండాలి. ఆరోగ్య శ్రీ పూర్తిగా నీరుగారిపోయింది, ఆరోగ్య ఆసరా లేదు. ఆస్పత్రులు నిర్వీర్యం అయిపోయాయి. మూడు త్రైమాసికాలు వచ్చినా.. విద్యా దీవెన, వసతి దీవెన లేదు. ఇంగ్లీష్ మీడియం లేదు, సీబీఎస్ఈ లేదు, టోఫెల్ క్లాసులు లేవు. గోరుముద్ద కూడా పాడైపోయింది. అన్ని రంగాలూ దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయి. ఉచిత ఇన్సూరెన్స్ గాలికి ఎగిరిపోయింది. ఆర్బీకేలు పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయి. పంటలకు ఎంఎస్‌పీలు రాని పరిస్థితి నెలకొంది. ఇంటివద్దకు



సేవలు నిలిచిపోయాయి. ఏం కావాలన్నా మళ్లీ జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాలి. లక్షన్నర పెన్షన్లు ఇప్పటికే తొలగించారు. లా అండ్ ఆర్డర్ ఘోరంగా ఉంది. దిశ యాప్ కూడా ఏమైందో తెలియదు. దారుణంగా అత్యాచారాలు జరుగుతున్నాయి. పోలీసులు దొంగ కేసులకు పరిమితం అయ్యారు. డ్యూటీ మరిచిపోయి మూడు సింహాలకు సెల్యూట్ కాకుండా, రాజకీయనాయకులకు మడుగులొత్తుతున్నారు. ఎక్కడ చూసినా స్కాంలే కనిపిస్తున్నాయి. ఇసుక టెండర్లకు రెండు రోజులే గడువు. కనీసం టెండర్లు పిలుస్తున్నారన్న విషయం ఎవ్వరికీ తెలియదు. టెండర్లు వేయడానికి ఎవ్వరూ కూడా పోని పరిస్థితి ఉంది. ఇసుక రేటు మన హయాంకన్నా డబుల్ రేటు, ట్రిపుల్ రేటు. మన హయాంలో ప్రజలకు రీజనబుల్ రేట్లకు ఇసుక వచ్చేది. ప్రతి నియోజకవర్గంలో 10 పేకాట క్లబ్బులు నడుస్తున్నాయి. ఎవరు ఏం చేయాలన్నా ఎమ్మెల్యేలకు కప్పం కట్టాల్సిందే. డబ్బు ఇవ్వకపోతే వ్యాపారమే లేదు. పోలీసుల సహాయంతో బెదిరిస్తున్నారు. నాలుగు నెలల్లో ఇంతటి అధ్వాన్నమైన పాలన ఎప్పుడూ చూసి ఉండం. ఇలాంటి సమయంలో మనం చేసిన మంచి పనులను ప్రజలు గుర్తిస్తారని జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.

మరో ఆరునెలల్లో సమావేశం ఉంటుందని కచ్చితంగా అప్పటికి గ్రామస్థాయిలో పార్టీ పటిష్ఠంగా ఉండేలా చూడాలన్నారు జగన్. పార్టీకి గ్రామస్థాయి కమిటీలతోపాటు అనుబంధ విభాగాలకి కూడా గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏదో కమిటీలు ఏర్పాటు చేసి వదిలేయకుండా వాటి పని తీరును మోనిటరింగ్ చేయాలన్నారు. అప్పుడే పెట్టిన లక్ష్యం నెరవేరుతుందని చెప్పుకొచ్చారు. అలాంటి పార్టీయే నెంబర్ వన్‌గా ఉంటుదన్నారు. వైసీపీకి గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పటిష్టమైన నాయకత్వం ఉందన్న జగన్... వాటిని సరైన విధంగా నడిపించాల్సిన బాధ్యత నాయకులపై ఉందని సూచించారు. అప్పుడే పార్టీ ఇచ్చే పిలుపుతో కేడర్‌లో కదలిక వస్తుందన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉండాలని దిశానిర్దేశం చేశారు.

మళ్లీ తమను అధికారంలోకి తీసుకొచ్చేది విశ్వసనీయతే అన్నారు జగన్. వైసీపీ ఇచ్చిన పథకాలు చేసిన పనులు ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని వివరించారు. ప్రతి వైసీపీ కార్యకర్త కూడా ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలడని... టీడీపీ కూటమి కార్యకర్తలు చేయగలరా అని ప్రశ్నించారు. అధికారంలోకి ఉన్నప్పుడు అమలు చేసిన పథకాలే వైసీపీకి శ్రీరామ రక్ష అని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియా కాలంలో యుద్ధం చేయాల్సింది ఒక్క చంద్రబాబుతోనే కాదని చెడిపోయిన వ్యవస్థలతో అని విమర్శలు చేశారు జగన్. పత్రికలతోపాటు సోషల్‌మీడియాతో యుద్ధం చేయాలన్నారు. వాటికన్నా బలంగా తయారు కావాలని సూచించారు. పార్టీ కమిటీలన్నీ సోషల్ మీడియాకు అనసంధానం కావాలన్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ కావాలని నేతలకు సూచించారు. ఎవరి సోషల్ మీడియా పేజ్ వాళ్లే రన్ చేసుకునేలా ఉండాలన్నారు. సోషల్ మీడియా ద్వారా పార్టీ మెసేజ్ గ్రామస్థాయికి వెళ్లాలని హితవు పలికారు. ఇలా ప్రతి అంశంపై దృష్టిపెట్టి దేశంలో అత్యంత బలమైన పార్టీగా వైఎస్సార్‌సీపీ తయారు కావాలని ఆకాంక్షించారు

## ఏపీలో రిపోర్టు చేసిన నలుగురు ఐఏఎస్ అధికారులు

రాష్ట్ర విభజన సందర్భంగా ఏపీకి కేటాయించినప్పటికీ, తెలంగాణలోనే విధులు నిర్వర్తిస్తున్న ఐఏఎస్ అధికారులు... డీవోపీటీ ఆదేశాల నేపథ్యంలో ఎట్టకేలకు నేడు ఏపీలో రిపోర్టు చేశారు. ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి కాటా, రొనాల్డ్ రాస్, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ ఏపీ సీఎస్ కు రిపోర్టు చేశారు. ఈ నలుగురు ఐఏఎస్ అధికారులు తెలంగాణలోనే కొనసాగేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. క్యాట్ ను ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. తెలంగాణ హైకోర్టులోనూ వారికి చుక్కెదురైంది. దాంతో డీవోపీటీ ఆదేశాలను పాటించక తప్పలేదు. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు నిన్న సాయంత్రం తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు.

## అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. వరికుంటపాడు మండలం, కనియంపాడులో పిల్లాపేరు వాగు పొంగి ప్రవహిస్తోంది. కొండాపురం మండలం, సత్యవోలు అగ్రారం మిడత వాగులో భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా నెల్లూరు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆనంద్, రెవెన్యూ, పోలీసు అధికారులతో దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాల నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలపై కలెక్టర్‌తో మంత్రి చర్చించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తుకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రెవెన్యూ, పోలీసు అధికారులను ఆయన ఆదేశించారు.

తుపాను ప్రభావం వల్ల ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉండాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచించారు. కలెక్టరేలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని, ప్రజలు ఎలాంటి భయాందోళనకు గురికావొద్దని మంత్రి చెప్పారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మంత్రి ఆనం చెప్పుకొచ్చారు. ఆనం ఆదేశాలతో ముఖ్యంగా ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లో ఆర్డీవో పావని, అధికారులు పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వర్షాల నేపథ్యంలో పాఠశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. కాగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా చిత్తూరు జిల్లాలో మూడురోజులుగా మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. ముంపు ప్రాంతాల్లోని ప్రజల కోసం ముందస్తుగా అధికారులు 208 పునరావాసకేంద్రాలు ఏర్పాటు చేశారు. వాకాడు, చిల్లకూరు, కోట, తడ, గూడూరు, బీఎన్‌కండ్రిగ, దక్కిలి ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. ఇక సముద్ర తీర ప్రాంత మండలాలైన చిల్లకూరు, వాకాడు, కోట, తడ, సూళ్లూరుపేటలో భారీ వర్షపాతం నమోదైన నేపథ్యంలో పోలీసు, రెవెన్యూ యంత్రాంగం సహాయక చర్యలకు సిద్ధమైంది. వాకాడు మండలం తూపిలిపాళెం ఎస్టీకాలనీ వాసులను ప్రభుత్వ పాఠశాలలోని పునరావాస కేంద్రానికి తరలించారు. మిగతా మండలాల్లోని ప్రజలను రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తం చేస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేసింది. మరోవైపు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను గూడూరు ఆర్డీవో కార్యాలయానికి తరలించారు. గురువారం భారీ వర్షం కురిసే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూముకు (ఫోను నెంబరు: 0877-2236007) లేదా ఆయా రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లోని కంట్రోల్‌రూమ్‌లకు సమాచారం ఇవ్వాలని అధికారులు తెలిపారు.

## వైసీపీ నాయకులను వేధించడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుంది

-మొదటిపేజీ తరువాయి

భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. తనను గురువారం విచారణకు పిలిచారని, రోజూ నిందితుల సంఖ్యను పెంచుకుంటూ వెళ్తున్నారని సజ్జల పేర్కొన్నారు. ఘటన జరిగిన రోజు తాను ఇక్కడ లేనని, ఇదే విషయాన్ని పోలీసుల విచారణలో తెలిపానన్నారు. టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనతో తనకు ఏ మాత్రం సంబంధం లేదన్నారు. ఆరోజు చాలా దూరంలో వేరే కార్యక్రమంలో పాల్గొన్నానని, ఆ వివరాలను విచారణ అధికారులకు ఇచ్చినట్లు తెలిపారు. ఏపీలో నెలకొన్న సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి వైసీపీ నాయకులపై ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయిస్తుందని వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. టీడీపీ కార్యాలయంపై దాడికేసులో మంగళగిరి పోలీస్‌స్టేషన్‌లో విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కేవలం వైసీపీ పార్టీకి చెందిన నాయకులపై దాడులు, అక్రమ కేసులు పెడుతూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సమస్యల నుంచి దృష్టిని మరల్చడానికి తప్పుడు వాంగ్మూలం సృష్టించి వారిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారని మండిపడ్డారు. ఘటన జరిగిన రోజున బద్వేలులో జరుగుతున్న ఉప ఎన్నికల్లో ఉన్నానని, దాడికేసులో తన ప్రమేయం లేదని పేర్కొన్నారు.

వైసీపీ నాయకులు స్వేచ్ఛగా తిరుగకుండా ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వైసీపీ నాయకులు ఏం చేసినా వైసీపీ నాయకులు బెదిరిపోరని, కళ్లు మూసుకుని, తెరుచుకునే లోగా ఎన్నికలు వస్తాయని గుర్తించుకోవాలని తెలిపారు. వైఎస్ జగన్ పాలనలో ఆధారాలు లేకుండా ఎవరిపై కేసులు నమోదు చేయలేదని వెల్లడించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తప్పుడు ఆలోచనలు మానుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేయాలని భావించడం ప్రజాస్వామ్యంలో సరియైనది కాదని అన్నారు.

**రాజకీయ కక్ష..**

వైసీపీ నేతలపై టీడీపీ కక్షపూరిత చర్యలకు దిగుతోందని సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. విపక్షం లేకుండా చేయాలని టీడీపీ కూటమి ప్రభుత్వం భావిస్తోందన్నారు. వైసీపీకి సీట్లు తక్కువగా వచ్చి ఉండవచ్చుని.. 40 శాతం ఓట్లు పడ్డాయనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఎన్నికల హామీల అమలు నుంచి రాష్ట్ర ప్రజల దృష్టి మళ్లించడంకోసమే ఈ కేసులు పెడుతున్నారన్నారు. పోలీసుల దర్యాప్తు పారదర్శకంగా జరగడం లేదని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వం మొదలు పెట్టిన తప్పుడు సంస్కృతికి బదులు కూడా ఇలాగే ఉంటుందని హెచ్చరించారు. 2019 నుంచి తాము కక్ష పూరితంగా వ్యవహరిస్తే టీడీపీ నాయకులు చాలా ఇబ్బంది పడేవారన్నారు. ఇప్పటికైనా టీడీపీ ప్రభుత్వం ఇటువంటి పనులు మానుకోవాలని తెలిపారు. దాడిలో పాల్గొన్నవారు తమ పేర్లు చెప్పారా లేదా పోలీసులు రాసుకున్నారా అని ప్రశ్నించారు.

**ఆధారాలతో ప్రశ్నించినా..**

టీడీపీ కార్యాలయం దాడి ఘటనపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల తమ విచారణలో ఎన్నో ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. దాడి ఘటనలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉందనడానికి ఆధారాలు లభించడంతోనే సజ్జలకు నోటీసులు జారీచేసి దర్యాప్తునకు పిలిచినట్లు తెలుస్తోంది. సజ్జల మాత్రం తనకు ఈ ఘటనతో ఎలాంటి ప్రమేయం లేదని, ఆ రోజు ఎక్కడో దూరంగా ఉన్నానని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. సజ్జల డైరెక్షన్‌లో దాడికి ప్లాన్ జరిగిందనే ప్రచారం జరిగింది. వైసీపీ ప్రభుత్వంలో నామ మాత్రంగా కేసు నమోదు చేసినా.. అప్పటి వైసీపీ ప్రభుత్వం ఒత్తిడితో కేసు దర్యాప్తు ముందుకు సాగలేదనే విమర్శలు వినిపించాయి.

## అమెరికాలో ఐటీ సినర్జీ సదస్సుకు మంత్రి నారా లోకేశ్

-మొదటిపేజీ తరువాయి

జరిగే ఐటీ సినర్జీ కాన్ఫరెన్స్ కు లోకేశ్ హాజరుకానున్నారు. అమెరికా పర్యటనకు మంత్రి లోకేశ్ వెంట ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ కూడా వెళుతున్నారు. లోకేశ్ బృందం ఏపీకి తిరిగొచ్చే వరకు ఏపీఈడీబీ సీఈవోగా సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శికి బాధ్యతలు అప్పగించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు · తెలుగు దినపత్రిక
ప్రకాశం

# సొంతింటి కల నిజం చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

### విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, అక్టోబర్ 17)**
పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని మోదేపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ రూ.30 లక్షల అంచనా వ్యయంతో సుమారు 800 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుండి వినతులు స్వీకరించి పరిష్కారమయ్యేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. పలువురు నూతన వితంతు,వృద్దాప్య పింఛన్ల కోరుతూ వినతులు అందించగా అతిత్వరలో నూతన పింఛన్ల అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కల నిజం చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని గృహ నిర్మాణాలు చేపట్టి ఖాతాలో ఒక రూపాయి జమ చేయబడిన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రభుత్వం నుండి నగదు జమ చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో ఎక్కడ తట్ట మట్టి వేసిన పాపాన పోలేదని తిమ్మాయపాలెం నుండి ఇలపావులూరు వరకు రోడ్డు మరమ్మతులకు 70 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు, దీపావళి నుండి ఉచితంగా 3గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు,గ్రామాలలో పారిశుధ్యంపై శ్రద్ధ చూపాలని, ఆరోగ్య సిబ్బంది గ్రామాలలో పరిసరాల శుభ్రత పై ప్రజలకు



4

# లోపాలు సరిదిద్దుకుని రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

### వైసీపీ హయాంలో రిమ్స్‌ని పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు
### రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతాం
### ప్రజారోగ్యానికి ఎన్డీయే ప్రభుత్వం పెద్దపీట
### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 17)**
ప్రజారోగ్యానికి ఎన్డీయే ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపుతామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. గురువారం మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, నగర మేయర్ గంగాడ సుజాత, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీలతో కలసి ఒంగోలు లోని రిమ్స్ ను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైయస్ ఆర్ ఆరోగ్యశ్రీ బోర్డు చూసి మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఎన్టీఆర్ వైద్య సేవ పేరుతో బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలోని ఓపి గదులను, అత్యవసర సేవా విభాగంను, ఫిజియోథెరిపీ యూనిట్ ను, బ్లడ్ కలెక్షన్ యూనిట్ ను, ఎన్టీఆర్ వైద్య సేవల కౌంటర్ ను, కాన్పులు, పిల్లల వార్డులను తదితర (తరువాయి 4లో...)





# తక్కువ ధరకే ఇసుక విక్రయం

### మరో 5 రోజుల్లో ఇసుక పూర్తి స్థాయిలో అందుబాటులోకి
### నెల్లూరు సిటీలో కొత్తగా మూడు ఇసుక రీచ్‌లు
### సెంట్రల్ డివైడర్లలో ఫ్లెక్సీలు నిషేదం
### గోడలకి పోస్టర్ అంటిస్తే...పక్క రోజే తీసేస్తాం
### నగరాభివృద్ధికి ప్రజలందరూ సహకరించండి
### కాలువల్లో పూడిక తీయడం వల్లే చుక్క నీరు ఆగలేదు
### రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 17)**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోరిక మేరకు ఇసుకను తక్కువ ధరకే ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా చూస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు జిల్లాలోని కోవూరు, పెన్నానదిలో ప్రారంభం కానున్న ఇసుక రీచ్‌లను ఆయన జిల్లా కలెక్టర్ ఆనంద్, కమిషనర్ సూర్యతేజ, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సంబంధిత అధికారులు, టీడీపీ నేతలతో కలిసి సందర్శించారు. ఇసుక రీచ్‌లను వివరాలను కలెక్టర్‌ను ఆయన అడిగి తెలుసుకున్నారు. ముందుగా స్థానికులు మంత్రి నారాయణను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీం కోర్టు ఆదేశాలు మేరకు జూన్ నుండి అక్టోబర్ 15వరకు డ్రెడ్జింగ్ చేయొచ్చు కానీ, ఓపెన్‌గా ఇసుక తీయకూడదు అని చెప్పడంతో ఇసుక కొరత కొంతమేర ఉందని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు వలన ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో మూడు స్టాక్ పాయింట్లు లో 6వేల (తరువాయి 4లో...)

# వెలుగు కథనానికి స్పందన




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 17)**
మండల కేంద్రమైన ఉలవపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని అంబేద్కర్ నగర్ గోపాల్ రైస్ మిల్ పరిసర ప్రాంతంలో విద్యుత్ స్తంభం గత కొన్ని నెలలు క్రితం నుండి స్తం భం పూర్తిస్థాయిలో ఒరిగి ఉంది. దీనికి తోడు స్తంభం పై భాగాన ఉన్న విద్యుత్ తీగలు పూర్తిగా క్రిందకి వాలటంతో ఏ క్షణాన ఏ ప్రమాదం ఎటువైపు నుంచి పొంచి ఉందోనని ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. ఈ విషయం పై "విద్యుత్ స్తంభం ఒరిగి ఉంది... ప్రజలు ప్రాణాలు పొంచి ఉన్నాయి" అనే శీర్షికతో షణ్ముఖ వెలుగు దినపత్రికలో కథనం ప్రచురితమైంది. కథనం పై స్పందించిన విద్యుత్ ఏఈ పి శ్రీనివాసులు వెంటనే తన సిబ్బందిని వెంట పెట్టుకొని విద్యుత్ స్తంభం యధాప్రకారం ఉండే విధంగా చర్యలు చేపట్టారు. దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయం పై స్పందించిన విద్యుత్‌శాఖ, షణ్ముఖ వెలుగు దినపత్రిక యాజమాన్యానికి ఉలవపాడు మేజర్ పంచాయతీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# భార్యను హతమార్చిన భర్త

### కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య మెడపై కత్తితో దాడి
### ఆసుపత్రికి తీసుకు వెళుతున్న నేపథ్యంలో మృతి
### శోకసంద్రంలో పిల్లలు



**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, అక్టోబర్ 17)**
మండలంలోని ఊళ్లపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న స్థానిక అంకమ్మ తల్లి దేవస్థానం తూర్పు భాగంలో పుట్ట వెంకట్రావు పుట్ట లక్ష్మీ తిరుపతమ్మ కుమారుడు అన్వేష్, పవిత్ర కుటుంబ సభ్యులు. అయితే పొట్ట వెంకట్రావు దినసరి కూలీ పనుల నిమిత్తం కొరకు సింగరాయకొండ పట్టణానికి ప్రతిరోజు వెళ్లి కూలి పని చేసుకుని కుటుంబ పోషణ గడుపుకునేవాడు. ఏం జరిగిందో తెలియదు కాని గురువారం రాత్రి ఒక్క సారిగా ఇంట్లో ఉన్న తిరుపతమ్మ పై కత్తితో దాడి చేశాడు. దీంతో తీవ్ర గాయాలైన ఆమెను హుటా హుటిన సింగరాయకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు ప్రైవేటు ఆసుపత్రికి తరలించాలని సూచించడంతో అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గ మధ్యంలో ఆమె మృతి చెందింది. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. తల్లి చనిపోవడంతో చిన్నారులు శోకసంద్రంలో మునిగిపోయారు. భార్య తిరుపతమ్మ పై దాడి చేసి హతమార్చిన భర్త వెంకట్రావు సింగరాయకొండ పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. ఎస్ఐ బి మహేంద్ర సిబ్బందితో కలిసి మృతురాలి నివాసానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యులను, గ్రామస్థులను విచారించారు. పోస్టుమార్టం నిమిత్తం తిరుపతమ్మ మృతదేహాన్ని కందుకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేంద్ర తెలిపారు.



# సొంతింటి కల నిజం చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం





అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూజగన్ రెడ్డి ప్రభుత్వం పంచాయితీ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా ఉంచిందని, పంచాయతీ ఖాతాలో జమకాబడిన 15వ ఆర్థిక సంఘం నిధులను లాగేసుకుని గ్రామాల్లో వీధిలైట్ల మరమ్మతులు, బ్లీచింగ్ పౌడర్ చల్లేందుకు డబ్బులు లేకుండా ఇబ్బందులకు గురి చేసిందని, పంచాయతీలను బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం సర్పంచులను గౌరవిస్తూ పంచాయతీ ఖాతాలలోనే నిధులు జమ చేస్తూ వారికే అధికారాలు కట్టబెట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అటు రాష్ట్రం ఇటు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు, అద్దంకి నియోజకవర్గంలో 40 కోట్ల రూపాయల పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు, గత జగన్ రెడ్డి ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ మరుగున పెట్టిందని అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు పడే పేదవారికి దన్నుగా కుటుంబం నిలుస్తుంది అన్నారు, అలాగే రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం 7హామీలు అమలు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా 3వేల ఉన్న అవ్వతాతల పింఛన్ ను4000 రూపాయలు చొప్పున అందించడమే కాకుండా 3 నెలల బకాయిలను కలిపి అందించి ఇచ్చిన హామీని నెరవేర్చడం జరిగిందని అలాగే ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మెగా డియస్సీ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులకు భరోసా కల్పించామని, ఉద్యోగులకు ప్రతినెలా ఒకటవతేదిన జీతాలు చెల్లించడం, పేదలకు కడుపునిండా కేవలం రూ.5 కే భోజనం అందించి నిరుపేదలకు అండగా నిలిచామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసి పట్టాదారు పాసుపుస్తకం పై రాజముద్ర వేసి ఇస్తామని చెప్పిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని గుర్తు చేశారు,దేశంలో ఎప్పుడూ,ఎక్కడా లేని విధంగా జగన్ రెడ్డి పట్టాదారు పాసు పుస్తకాలపై తన బొమ్మను ముద్రించుకున్నారని తెలిపారు. ఇది జగన్ రెడ్డి ప్రచార పిచ్చికి పరాకాష్ట అని పేర్కొన్నారు. ఇందుకోసం రూ.15 కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారని మండిపడ్డారు. పొలాల సరిహద్దు రాళ్లపై కూడా తన బొమ్మను ముద్రించి రూ.700 కోట్ల ప్రజాధనం వృధా చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ సొమ్మును సరిగ్గా వినియోగించుకుని ఉంటే రాష్ట్రంలోని ఏదో ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చేదని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్లే నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక్కడే అని నమ్మి ప్రజలు రికార్డు స్థాయిలో సీట్లు అందించారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.

# తక్కువ ధరకే ఇసుక విక్రయం







టన్నుల ఇసుక తీస్తున్నామన్నారు. ఈ ఆరువేల టన్నుల ఇసుకన మన జిల్లాకే కాకుండా, ఇతర జిల్లాలైన ప్రకాశం, బాపట్లకు కూడా పంపించాలని చెప్పడంతో అందువల్లే కొంత ఇబ్బంది ఏర్పడిన మాట వాస్తవమేనన్నారు. ఆ ఇబ్బందిని అధిగ మించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నెల్లూరు సిటీలో కొత్తగా సోమవారం నుండి మూడు ఇసుక రీచ్ లు రాబోతున్నాయని చెప్పారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా మరో నాలుగు ఇసుక రీచ్ లు వస్తాయన్నారు. అలాగే ఇతర ప్రాంతాల్లో కూడా రివ్యూ చేయాలని ఇప్పటికే కలెక్టర్‌ను ఆదేశించడం జరిగిందన్నారు. రేటు తగ్గాలంటే ఇసుక సప్లయ్ పెరగాలని తెలిపారు. నిన్న జరిగిన కేబినెట్‌లో ఇసుక విక్రయాలపై సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారన్నారు. అన్నీ రీచ్ లు అందుబాటులోకి వస్తే జిల్లా లో రోజుకు 22 వేల టన్నులు ఇసుక అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మరో 5 రోజుల్లో ఇసుక పూర్తి స్థాయిలో అందుబాటులో వుంటుందన్నారు. నెల్లూరు సిటీలోని కాలువల్లో పూడికలు తీయడం వల్లే ఎక్కడ కూడా వరద నీరు ఆగలేదన్నారు. సిటీ అందంగా మారాలన్న ఉద్దేశంతో సెంట్రల్ డివైడర్లలో పోస్టర్లను నిషేధిస్తున్నామన్నారు. ఆల్ రెడీ కొన్ని రాష్ట్రాల్లో దీనిని చట్టం చేశారని, త్వరలోనే మన రాష్ట్రంలో కూడా చట్టం చేస్తామని చెప్పారు. అలాగే నగరంలోని గోడలకు ఎవరైనా పోస్టర్లు అంటిస్తే పక్క రోజే తీసేస్తామన్నారు. ఫ్లెక్సీలు కూడా 48 గంటలు మాత్రమే ఉంచుకోవాలని, ఆ తరువాత వాటిని కూడా తీసేయాలని, అందుకు ప్రజలందరూ సహ కరించాలని మంత్రి కోరారు. అదే విధంగా రోడ్లపై ఆవులు, పశువులు ఉండడం కరెక్ట్ కాదన్నారు. ఎవరి వారు పశువులను వారే షెడ్లలో ఉంచుకోవాలని కోరారు. ముఖ్యంగా రూ.54 కోట్లతో సిటీలో డ్రైన్లు డిజైన్ చేయమని ఇప్పటికే అధికారుల్ని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ విధంగా నెల్లూరు సిటీని వన్ బై వన్ డెవలప్ చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. నగరాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని మరో సారి మంత్రి నారాయణ విజ్ఞప్తి చేశారు.

# లోపాలు సరిదిద్దుకుని రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి











విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రి నిర్వహణ పై వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రి వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొంతమంది సిబ్బందిలో అలసత్వం కనిపిస్తోందన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. లోపాలు సరిదిద్దుకుని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. వైసీపీ హయాంలో రిమ్స్ ని పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. జిల్లాలోని అన్ని ప్రాంతాలతో పాటు కర్నూలు జిల్లా నుంచి కూడా ప్రజలు రిమ్ కి వస్తున్నారంటే ఆస్పత్రిపై వారికున్న నమ్మకం. ఆస్పత్రిలో రోగులకు సరిపడా రక్త నిల్వలు లేవు. పట్టణంలోని ప్రవేట్ బ్లడ్ బ్యాంకుల నుంచి సేకరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఆస్పత్రి పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచాలి. మళ్లీ విజిట్ కి వస్తా....లోపాలు సరిదిద్దుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి అన్నారు. వైసీపీ పాలనలో నాసికరం మద్యంతో 20 నుంచి 40 ఏళ్ల వయస్సున్న యువకులు వేలాది మంది లివర్ దెబ్బతిని చనిపోయారు. మేం రూ. 99 కే నాణ్యమైన మద్యం అందిస్తున్నాం, మా ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోంది. వైసీపీ హయాంలో పాఠశాలలు, కాలేజీలు సైతం గంజాయి, డ్రగ్స్ కి అడ్డాగా మారాయి. డ్రగ్స్, గంజాయి మాఫియాపై రౌడీషీట్లు ఓపెన్ చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. నగరాల్లోని నడివీధుల్లో వాళ్ల ఫోటోలు ఫ్లెక్సీలు వేయిస్తాం, రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ పూర్తిగా నిర్మూలించేందుకు ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రిమ్స్‌లో ఓపి పెరిగేలా, మెరుగైన వైద్య సేవలు అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుతుందన్నారు. ఈ రోజు గైనిక్ వార్డులను, కొన్ని విభాగాలను పరిశీలించడం జరిగింది. వైద్య సేవలు అందించడంలో సంతృప్తి గా వున్నప్పటికినీ, శానిటేషన్ సెక్యూరిటీ విషయాలో కొన్ని పిర్యాదులు రావడం జరిగిందని, వీటిని సరి చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత సుపరింటెండెంట్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రిమ్స్ లో చికిత్స పొందుతున్న రోగులకు అవసరమైన బ్లడ్ ను ప్రవేట్ బ్లడ్ బ్యాంకు లనుండి పొందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. మంత్రితో పాటు ఆస్పత్రి పరిశీలించిన వారిలో ఆసుపత్రి సుపరింటెండెంట్ డాక్టర్ దుర్గాదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్స్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 17)**

తెలుగుదేశం పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని కుంచేపల్లి, ఈగలపాడు గ్రామలలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొని గ్రామంలోని పలు సిసి రోడ్లకు భూమి పూజ చేసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014 -19 సంవత్సరముల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 85 కిలోమీటర్ల మేర నియోజకవర్గం లో సీసీ రోడ్లను పూర్తి చేశామని గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏడు కిలోమీటర్ల మేర మాత్రమే సిసి రోడ్లు వేసి గ్రామాల అభివృద్ధి మరిచారని అన్నారు. వచ్చే ఐదేళ్లలో మిగిలి ఉన్న 90 కిలోమీటర్ల సీసీ రోడ్లను పూర్తి చేస్తామని అన్నారు. వచ్చే ఐదేళ్లలో ప్రతి గ్రామంలో సంపూర్ణంగా సిసి రోడ్లు డ్రైనేజ్ కాలువలు నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కొండాయపాలెం గ్రామంలో రైతు కూలీలను పలకరించి వారి యోగకక్షేమాలను విచారించారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, కుంచేపల్లి సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మండల అధికారులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# భవన నిర్మాణ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**(షణ్ముఖ వెలుగు, కంభం, అక్టోబర్ 17)**

కంభం పట్టణంలోని అంకాలమ్మ గుడి తిప్ప దగ్గర నివాసం ఉంటున్న భవననిర్మాణ కార్మికుడు రంగస్వామి కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. రంగస్వామి సెంట్రింగ్ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు. రంగస్వామి మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ ఈరోజు కంభం మండల భవననిర్మాణ కార్మికసంఘం కమిటీ సభ్యులు, కార్మికులు కలిసి కొంతమేర డబ్బులు పోగుచేసి మృతుడు రంగస్వామి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.22,500లు ఆర్థిక సహాయం అందించారు. కంభం మండలంలోని కార్మికులు ఎదుటివారిని సహాయం అందించడంలో ఎప్పుడూ ముందు ఉంటారని మృతుడి కుటుంబ సభ్యులు సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షులు రోశయ్య ప్రధాన కార్యదర్శి ఖాజావలి మాట్లాడుతూ కార్మికులు అందరూ యూనియన్‌లో చేరమని యూనియన్‌లో ప్రతినెలా సభ్యత్వం కట్టుకోవాలని సభ్యత్వం కట్టుకొనే వాళ్ళకి ఏదైనా ప్రమాదం జరిగినా మరణించినా మా శక్తిమేరా అందరం కలిసి ఎంతోకొంత సహాయం అందిస్తామని ఈ సందర్భంగా భవననిర్మాణ కార్మికులను కోరారు. అలాగే మేము చెప్పిన ప్రతిసారి మా మాటకు విలువఇచ్చి సహాయం అందిస్తున్న కార్మికులకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఉలవపాడు శాఖ గ్రంధాలయంలో ఘనంగా ఆదికవి వాల్మీకి జయంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 17)**

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖ గ్రంథాలయంలో గురువారం వాల్మీకి ఆదికవి జయంతి సందర్భంగా గ్రంథాలయ పాలకులు డి.కోటేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్మీకి భారతీయ ఇతిహాస సాహిత్యంలో అత్యంత ప్రముఖమైన ప్రాచీన కవి. ఆయనే తొలి కవి అనే కారణంగా ఆదికవి అని పిలుస్తారు. వాల్మీకి సంస్కృతంలో రాసిన రామాయణం ప్రపంచంలోనే అత్యంత ప్రసిద్ధమైన కావ్యాలలో ఒకటి. వాల్మీకి జీవితం కూడా చాలా ఆసక్తికరమైనది, ఎందుకంటే దొంగవాడి నుండి మహా తపస్వి,కవి అయ్యారు. ఆయన తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ తరపున తుఫాను బాధితులను కాపాడినందుకు ధన్యవాదములు

### రావినూతల ఏసుబాబు



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 17)**

రాష్ట్రంలోని ప్రజలందరూ క్షేమంగా ఉన్నారని భావిస్తూ ఎమ్మార్పీఎస్ తరపున రావినూతల ఏసుబాబు తుఫాను ప్రభావం వల్ల ఎవరికి ప్రాణం నష్టం జరక్కుండా ఎన్డీఏ కూటమికి ధన్యవాదాలు తెలిపారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైక్లోన్ తుఫాన్ వల్ల ఎవరికి ఇబ్బంది జరగకుండా కలెక్టర్లు, ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు, అందరూ కూడా నిర్లక్ష్యం వహించకుండా సబ్ కలెక్టర్, ఎన్డీఏ ప్రభుత్వం, ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రాణాలను వారి రక్షణ బాధ్యతలు చేపట్టినందుకు ప్రతి ఒక్కరుకు పేరు పేరునా ఎమ్మార్పీఎస్ తరపున రావినూతల ఏసుబాబు అభినందనలు తెలియజేశారు.

## వాల్మీకి మహర్షి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన టిడిపి నాయకులు



**(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 17)**

పామూరు పట్టణంలోని టిడిపి ఆఫీసు నందు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు తెలుగుదేశం నాయకులుశ్రీవాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ శ్రీనివాసులు ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహారావు, ఇర్రి కోటిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, షేక్ హాజీ గౌస్ బాషా, షేక్ ఖజా రహంతుల్లా, కావేటి సుబ్బయ్య, పందిటి హరీష్, బత్తుల సత్యం, గుత్తి మహేష్, షేక్ నాయిబ్ రసూల్, శేషం మోషే, కొండ నరసింహులు, వాల్మీకి సోదరులు టిడిపి మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు మండ్ల రమణయ్య, మీనిగ శ్రీను, మండ్ల మల్లికార్జున, నల్లబోతుల వెంకటేశ్వర్లు, టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.

## చెంగాళమ్మ తల్లిని దర్శించుకున్న తెలంగాణ న్యాయమూర్తి సుధ



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, అక్టోబర్ 17)
సూళ్లూరుపేటలోని శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ పి సుధ గురువారం దర్శించుకొన్నారు. వారిని సహాయ కమీషనరు కార్యనిర్వాహణాధికారి బి ప్రసన్నలక్ష్మీ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులచే శ్రీ అమ్మవారికి పూజలు నిర్వహించన తదుపరి వేదపండితులచే ఆశీర్వచనం చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఈ కిరణ్మయి, సూళ్ళూరుపేట జడ్జి అనూష, ఎమ్మార్వో నరసింహారావు, సీఐ మురళీక్రిష్ణ, ఎస్ఐ బ్రాహ్మణ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిరెడ్డి కొండారెడ్డికి ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, పీసీ పల్లి, అక్టోబర్ 17)
ఇటీవల ముంబై ఆంధ్ర మహాసభలు అధ్యక్షులుగా ఎన్నికైన కనిగిరి వాసి మాదిరెడ్డి కొండారెడ్డికి గురువారం పీసీపల్లి లో జరిగిన పల్లె పండుగ కార్యక్రమానికి అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాదిరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత వాసిగా పుట్టడం నా అదృష్టమని ముంబైలోనే కాదు ఇక్కడ కూడా తన వంతు సహాయ, సహకారాలు ఎప్పటికీ అందిస్తామన్నారు. అదే విధంగా కరోనా సమయంలో చాలా మందికి నిరుపేదలకు నిర్భాగ్యులైన వారికి కూడా తన వంతు సహాయం చేసినరని ఆయన తెలిపారు.

## మార్కాపురం ఎంపీడీవోగా బోగాని శ్రీనివాసులు





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్ఛార్జి, అక్టోబర్17)
మార్కాపురం ఎంపీడీవోగా బోగాని శ్రీనివాసులు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మార్కాపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్ అండ్ ఆర్డిగా బదిలీపై తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం కమిషనర్ గా బాధితులు నిర్వహించి అక్కడ నుండి వచ్చి పూర్తి అదనపు బాధ్యతలతో మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జిల్లా పరిషత్ ఒంగోలు సీఈఓ ఆదేశాల మేరకు మార్కాపురం ఎంపీడీవోగా జాయిన్ అయ్యారు. వీరు గతంలో ఫారిన్ సర్వీస్ పై చీమకుర్తి అద్దంకి వినుకొండ రామచంద్రాపురం తూర్పుగోదావరి జిల్లాలలో మునిసిపల్ కమిషనర్గా పనిచేసేయున్నారు. ఇప్పుడు వీరి మాతృ శాఖ అయిన పంచాయతీరాజ్ కు బదిలీ అయి మార్కాపురం ఎంపీడీవోగా చార్జి తీసుకున్నారు. వీరిని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయం సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ సెక్రెటరీ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ రామసుబ్బారెడ్డి, టైపిస్టు రెహమాన్, పరిపాలనాధికారి మండల స్పెషల్ ఆఫీసర్ ఇన్చార్జి ఎంపీడీవో వైభాగ్యవతి, అసిస్టెంట్ ఇంజనీర్ మోహన్ రాజా లు, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, పలువురు సర్పంచులు కలసి అభినందించారు .ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లడం నా విధి అని ఎందుకు అనుగుణంగా యంత్రాంగాన్ని పనిచేయిస్తానని ఈ మండలానికి ఎమ్మెల్యే వారికి మంచి పేరు తీసుకుని వస్తానని తెలిపారు.

## పల్లెల ప్రగతితోనే దేశాభివృద్ధి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్ఛార్జి, అక్టోబర్ 17)
గ్రామాలలో మౌలిక వసతులను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి రామంజిలరెడ్డి అన్నారు. గురువారం మార్కాపురం మండలం దరిమడుగు గ్రామంలో సిమెంట్ రోడ్, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బట్టగిరి గౌతమి, ఎంపీడీవో శ్రీనివాసరావు, డిఎల్పిఓ భాగ్యవతి, పంచాయితీ ఏఈ, ఏపీఓ జీవరత్నం, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొగాకు బోర్డు వద్ద ఆక్రమణల తొలగింపు

### 40 ఏళ్లుగా నివాసం ఉంటున్న తమకు కనీసం నోటీసులు ఇవ్వకుండా తమ ఇల్లు తొలగించడం అన్యాయం కన్నీటి పర్యంతమైన బాధితులు

















(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 17)
ఒంగోలు కర్నూల్ రోడ్డు పాల కేంద్రంకు అతి సమీపంలో పొగాకు బోర్డును ఆనుకొని దాదాపు 40 ఏళ్ల పై బడి నివాసముంటున్న అక్రమణదారుల ఇళ్లను పోలీసులులు సహకారంతో రెవెన్యూ సిబ్బంది గురువారం తొలగించారు. రిజిస్ట్రేషన్ భూమి కావడంతో కోర్టులో పెండింగ్లో ఉన్న ఈ స్థల వివాదం ఎట్టకేలకు స్థల సొంతదారులు హైకోర్టు ఆదేశాలతో ఆక్రమణలో ఉన్న ఇళ్లను ప్రోక్లైన్లతో తొలగించారు. 40 ఏళ్లుగా ఉంటున్న తమకు చెప్పా చేయకుండా అక్రమంగా ఇళ్లను తొలగించడం అన్యాయమని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొలగింపు కార్యక్రమం సందర్భంగాపోలీసులు ఉండడంతో ఎటువంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టలేదు. బాధితులు తమ సామాగ్రిని వేరేచోటకు తరలిస్తున్నారు.

## కలివెలపాలెంలో రూ.10లక్షలతో సిసి రోడ్లు ప్రారంభించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 17)
నెల్లూరు రూరల్ పరిధిలోని కలివెలపాలెం గ్రామంలో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా కలివెలపాలెం గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు పనులకు టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ కుమార్ యాదవ్. చేతుల మీదగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కోట్ల రూపాయల నిధులతో రోడ్లు,డ్రెయిన్లు,మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వకుండా అభివృద్ధిని విస్మరించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి, గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేపించమన్నారు. కలివెలపాలెం గ్రామంలో అనేక సంవత్సరాల నుండి మౌలిక వసతులు లేకుండా ఉన్న స్మశానానికి, కాంపౌండ్ వాల్ నిర్మాణం మరియు మౌలిక వసతుల కల్పన కోసం 15 లక్షల రూపాయల వ్యయంతో అధికారులకు ప్రతిపాదనలను నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పంపించామన్నారు.ఇంకా మరి కొందరు మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మధు రెడ్డి, వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మన్ ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, ఎం.పీ.డీ.వో. శైలేంద్ర కుమార్, టిడిపి నాయకులు వెడిచేర్ల వెంకటేశ్వర్లు యాదవ్ , చెన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, పోతయ్య, శివయ్య, కామయ్య , కిషోర్ రెడ్డి, వెంకయ్య, సురేంద్ర రెడ్డి,ఈశ్వరయ్య, శ్యామయ్య, కిష్టయ్య, మల్లి , మధుబాబు, హజరతయ్య, రమణయ్య, వెంకటరామణయ్య, వెంకట శేషయ్య, శ్రీనివాసులు, రాజేష్, మునిచంద్ర, లక్ష్మణ్, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## దెబ్బతిన్న వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, అక్టోబర్ 17)
మండలంలోని తూర్పు ఖమ్మంపాడు, కోటితీర్థం గ్రామాలలో వర్షాల కారణంగా దెబ్బతిన్న గుడి పొలాలను ఆత్మకూరు పిడి శివన్నారాయణ,కెవికె కోఆర్డినేటర్ శివ జ్యోతి, సైంటిస్ట్ సురేఖ,నాయక్ లు బుధవారం పరిశీలించారు. రైతులకు తగు సూచనలు చేశారు. 50 గ్రాములు గళ్ళ ఉప్పు ద్రావణాన్ని లీటరు నీటితో కలిపి పిచికారి చేయాలని సూచించారు. వారితో పాటు వ్యవసాయ అధికారి శశిధర్ కూడా పాల్గొన్నారు. గ్రామ ప్రజల దగ్గర అడిగి వివరాలు తెలుసుకున్నారు.

## మన్నేటికోట తుఫాన్ బాధితుల మెడికల్ క్యాంపును సందర్శించిన కందుకూరు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రియంవద



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 17)
మండల పరిధిలోని మన్నేటికోట గ్రామంలో గురువారం జరిగినతుఫాను బాధితుల మెడికల్ క్యాంపును కందుకూరు డిప్యూటీ డిఎంహెచ్వో గారు డాక్టర్ ప్రియంవద సందర్శించడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి ప్రజలను ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించి ఎవరికైనా ఏమైనా వ్యాధులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అందరూ శు ద్ధి పరిచిన నీటిని తాగాలని వివరించడం జరిగింది. సంబంధిత సిబ్బందికి అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని వివరించడం జరిగింది. అలాగే కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కూడా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరేడు వైద్యాధికారి డాక్టర్ కె శ్రీనివాసరావు, ఎంపీహెచ్ఈఓ షేక్ అరీఫ్, పి లక్ష్మీనారాయణ, ఏఎన్ఎం శోభ, తదితరులు పాల్గొన్నారు.

# బ్రాందీ షాపుల యాజమాన్యం

### నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందే

### ఎక్సైజ్ శాఖ సీఐ కె సురేంద్ర వెల్లడి



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇన్ఛార్జి, అక్టోబర్ 17)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా మొదలైన నూతన మద్యం పాలసీ విధానంలో సూళ్లూరుపేట సెక్షన్ పరిధిలో మొత్తం 21 షాపులకు గాను 318 దరఖాస్తులు వచ్చాయని ఈ దరఖాస్తులు వలన ప్రభుత్వానికి రూ.6,36,00,000 వచ్చిందని సిఐ సురేంద్ర తెలిపారు. వైన్ షాపులు యాజమాన్యం స్కూళ్లకు, దేవాలయాలకు, కచ్చితంగా 100 మీటర్ల దూరంలో వైన్ షాపులు పెట్టుకోవాలని, కచ్చితంగా ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ రేట్లకే మద్యం విక్రయాలు జరగాలని, వైన్ షాపు నుండి మద్యం బయటకు తీసుకుని వెళ్లి బయట బెల్ట్ షాపుల్లో అమ్మడానికి ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునే ప్రసక్తే లేదని, ఒకవేళ షాప్ యజమాని అలా బయటకు మద్యం తరలిస్తున్న సమయంలో మాకు పట్టుబడితే సాపు యజమానికి 20 లక్షల జరిమాన విధించబడుతుందని సీఐ తెలిపారు.షాపు ఉదయం 10 గంటలనుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే తెరవబడి ఉంటుందని తెలిపారు. షాపు దగ్గర మద్యం తీసుకున్న వ్యక్తి ఇంటికి గానీ బయట ప్రదేశానికి వెళ్లి తాగాలని వైన్ షాప్ పక్కన, పక్కనే ఉన్న చిల్లర అంగట్లో కూడ త్రాగకూడదని తెలిపారు. ఏ గ్రామంలో అయినా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిఐ ఫోన్ నం.9440902515 నంబర్ కి ఫోన్ చేసి తెలియజేయాలని తెలిపారు. ఈ విషయంలో మా సిబ్బంది ఎప్పుడు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు డివిజన్ సిఐ బాలకృష్ణ, ఎస్ఐ ఏవి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

# భరతజాతిని ఐక్యంగా ఉంచే గొప్ప మహాకావ్యం రామాయణం

## జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 17)**

భారతజాతి మొత్తాన్ని ఐక్యంగా ఉంచే గొప్ప భావజాలం గల మహాకావ్యం రామాయణమని జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ పేర్కొన్నారు. కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో వాల్మీకి మహర్షి జయంతిని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత బిసి నాయకులు వెంట రాగా జ్యోతి ప్రజ్వలన అనంతరం మహర్షి వాల్మీకి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలంకరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతజాతి మొత్తాన్ని ఐక్యంగా ఉంచే గొప్ప మహాకావ్యం రామాయణమని, అటువంటి సుందర కావ్యాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. రామాయణాన్ని ప్రతి ఒక్కరూ చిన్నప్పటినుండి వింటూ ఉంటారని, కానీ జీవితంలో ఎదిగే కొద్దీ రామాయణ మహాకావ్య స్ఫూర్తి అందరికీ అర్థమవుతుందన్నారు. భారతదేశంలోని ప్రతి గ్రామంలో రామాయణ ఇతిహాస గాథ విన్పిస్తూ ఉంటుందన్నారు. దేశమంతటిని ఒకటిగా నిలిపే శక్తి రామాయణ మహాకావ్యానికే ఉందన్నారు. మరో వెయ్యేళ్ళు గడిచినప్పటికీ రామాయణ మహాకావ్యం ప్రజల మనసుల్లో ఎప్పటికీ నిలిచి ఉంటుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ వసతి గృహాల్లో ఎక్కువగా పేద పిల్లలు ఉంటారని, అటువంటి వసతి గృహాలను అభివృద్ధి చేయడానికి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా కృషి చేస్తామన్నారు. ఏడు ఖండాలుగా విభజించిన రామాయణ మహా కావ్యం ఎంతో సుందరమైందని, సీతారాముల గుణగణాలను స్తుతిస్తూ బీసీ నాయకులు చల్లా వెంకటసుబ్బయ్య రామాయణ శ్లోకాలను వీనుల విందుగా ఆలపించారు. ఈ



కార్యక్రమంలో డి ఆర్ ఓ లవన్న, వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారి ప్రసూన, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శ్రీనివాసులు, బీసీ నాయకులు బూదాటి రాధాకృష్ణయ్య, జనార్ధన్, నాగరాజారావు, వెంకటసుబ్బయ్య, హజరతయ్య, కోటేశ్వరరావు, మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ బర్త్ డే రమా

## సతీమణి రమాదేవికి శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి నారాయణ

## కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టిన నారాయణ

## ఆలయంలో ప్రత్యేక పూజలు, క్యాంప్ కార్యాలయంలో సంబరాలు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 17)**

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పుట్టిన రోజు వేడుకలను...కూటమి నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరులోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో... మంత్రి నారాయణ చేతుల మీదుగా కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. రమాదేవికి వీడియో కాల్ చేసి...హ్యాపీ బర్త్ డే రమా అని నారాయణ విష్ చేయగా... హ్యాపీ బర్త్ డే రమాదేవి మేడమ్ అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మోదు బోయిన వారి వివాహ వేడుకల్లో దారపనేని



**(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 17)**

మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య సోదరుడు చెనికల మాధవరావు, సతీమణి జయమ్మ దంపతుల కుమార్తె లక్ష్మీ సౌభాగ్యవతి అన్నపూర్ణ, ఒంగోలు పట్టణ వాస్తవ్యులు మోదుబోయిన లక్ష్మీనారాయణ సతీమణి ప్రభావతి దంపతుల కుమారుడు చిరంజీవి మనోజ్ కుమార్‌ల వివాహ వేడుకలు బుధవారం రాత్రి ఒంగోలు పట్టణంలోని బచ్చల బాలయ్య కళ్యాణ మండపంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో చెనికల వారి ఆప్తమిత్రులు, శ్రేయోభిలాషి అయినటువంటి కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో ఒంగోలు టిడిపి నాయకులు వై వి సుబ్బారావు,తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్ధన్ రావు, రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి మోరుబోయిన గంగరాజు యాదవ్, చెనికల పెదమాల కొండయ్య, చిన్న మాల కొండయ్య, కృష్ణ, దారపనేని దేవరింటీ కృష్ణ, మిరియం సుబ్బరాయుడు, మానం మల్లికార్జునరావు, సుబ్బరాయుడునూతలపాటి వెంకటేశ్వర్లు అండ్ బ్రదర్ ,చెనికల మాల కొండయ్య (పెద్దాయన) నాగేశ్వరరావు, రమణ, శ్రీనివాసులు, బొడ్డు వెంకటేశ్వరరావు అండ్ బ్రదర్స్ , చెనికల వారి కుటుంబ సభ్యులు, మోదు బోయిన వారి కుటుంబ సభ్యులు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

# నేరం ఒకరిది... శిక్ష మరొకరికా...

## అవినీతి చేసిన అధికారులపై వేటు ఉండదా

## చిన్న ఉద్యోగుల పై చర్యలు తీసుకొని మమ అనిపించారు

## అవినీతి చేసిన అధికారులను శిక్షించాల్సిందే

## డిఎల్‌డివో ఉషారాణిపై విచారణ జరిపించాలి

## సుజన్ మాదిగ డిమాండ్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 17)**



జిల్లా పంచాయతీ కార్యాలయంలో బదిలీల వ్యవహారంలో అవినీతికి పాల్పడిన డివిజినల్ స్థాయి అధికారిణి పై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్మ సుజన్ మాదిగ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లా పంచాయతీ కార్యాలయంలో ఇప్పటివరకు జరిగిన బదిలీల వ్యవహారంలో తప్పు ఒకరు చేస్తే, మరొకరికి శిక్ష అన్న చందంగా డిపిఓ కార్యాలయంలో ఇటీవల కాలంలో జరిగిన బదిలీలలో, గ్రామపంచాయతీ సెక్రటరీ నుండి గుమస్తాలు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ల పోస్టులు, బదిలీ చేయాలంటే ఒక్కొక్క పోస్టు ఒక్కొక్క రేటు పెట్టి మరి వసూళ్లకు పాల్పడిన డివిజినల్ స్థాయి అధికారిణి, ఇన్చార్జి డిపిఓ ఉషారాణి పనిచేశారన్నారు. ఆమె చేతివాటం ప్రదర్శించి ఎడాపెడా వసూలు చేసి, తీరా అవినీతి బయటపడేసరికి, కిందిస్థాయి ఉద్యోగులపై నెట్టి తను తప్పించుకుంది. గతంలో ఇన్చార్జి డిపిఓ గా ఉన్న ఉషారాణి ప్రతి గ్రామపంచాయతీ తనిఖీకి వెళితే, అక్కడ సెక్రటరీ ఆమె చేతికి డబ్బులు కవరిచ్చి పంపించాల్సిందే అన్న నానుడి జిల్లాలోని ప్రతి పంచాయతీలో ఉంది. అటువంటి అధికారినికి జిల్లా స్థాయిలో ఒక్కసారిగా బదిలీలు వచ్చేసరికి, పంట పండినట్లుగా ఉండి, ప్రతి పోస్టింగ్ కి ముక్కు పిండి వసూలు చేసింది అనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ సంఘటనపై పలుమార్లు జిల్లా మంత్రి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఆ విచారణను పక్కదారి పట్టించి, కిందిస్థాయి ఉద్యోగులకు తాత్కాలిక వేటు వేయుంచేలా పథకం రూపొందించి ప్రధాన వసూలు దారిని మాత్రం తప్పించుకుంది. కొత్తగా వచ్చిన డిపిఓకి జిల్లా కేంద్రం కార్యాలయంలో జరిగే పనులపై పూర్తి అవగాహనకు రాకపోవడంతో, తాను మాత్రం అవినీతిపరురాలను కాదని ఆమె బిల్డప్ ఇస్తూ, విచారణ పక్కదారి పట్టించింది. తక్షణమే ఇన్చార్జి డిపిఓగా పనిచేసిన మహిళా అధికారిని పై, పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు చేపట్టాలని సుజన్ మాదిగ డిమాండ్ చేశారు.

# ఘనంగా మంత్రి నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి జన్మదిన వేడుకలు









**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 17)**

ప్రగతి చారిటీస్‌లో పిల్లల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. స్మైల్ సింబల్స్ బాల్స్ ను పిల్లలకు పంచి పెట్టి అనంతరం భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా గునుకుల విజయలక్ష్మి మాట్లాడుతూ అందరి జీవితాలలో నవ్వులు పూయించాలని భావించే పొంగూరు రమాదేవి నారాయణ దంపతులు చల్లగా ఉండాలని కోరుకుంటూ అనాథ పిల్లల ఆనందాల మధ్య జన్మదిన వేడుకలు చేయటం జరిగింది. అందరికి తెలిసిందే ప్రగతి చారిటీస్ లో బాత్రూములు సరిగా లేవని రమాదేవి ఇక్కడ అన్ని వసతులతో మరుగుదొడ్లు కట్టించడమే కాగా ప్రతి నెల డీప్ క్లీనింగ్ ఆదేశించారు. సేవే మార్గం ప్రేమే లక్ష్యంగా నడుస్తున్న మా రమాదేవి, మంత్రి నారాయణ మరిన్ని విజయాలు సాధించాలని విష్ యు హ్యాపీ బర్త్‌డే రమక్కా అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మం గుప్తా, శ్రీనివాసులు, రమణయ్య, సిరి శ్రీనివాసులు, గునుకుల కిషోర్, పసుపర్తి కిషోర్, భావిశెట్టి కిషోర్, చక్రధర్, దొరబాబు, చౌదరి, విశాలాక్షి, గాయత్రి, కళ్యాణి, దూదిశెట్టి కళ్యాణి, తెలుగుదేశం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



**(షణ్ముఖ వెలుగు, కావలి, అక్టోబర్ 17)**

కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు అనారోగ్యంతో బాధపడుతున్న మేదరమెట్ల ఈశ్వర్‌రెడ్డిని గురువారం ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో నెల్లూరు ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకొని ప్రస్తుతం ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను పరామర్శించి త్వరగా కోలుకోవాలని కోరారు..అనంతరం గౌరవరం గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు ఇండ్ల సూర్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందటంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి సూర్యనారాయణ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పమిడి రవికుమార్ చౌదరి, గౌరవరం టిడిపి నాయకులు చింతం బాబుల్‌రెడ్డి, సురే శ్రీనివాసులురెడ్డి, సూరే హరిచంద్రరెడ్డి, గోసాల శ్రీనివాసులురెడ్డి, అశోక్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పన్నూరు, వల్లాయపాలెంలో పొలం పిలుస్తుంది





**(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, అక్టోబర్ 17)**

మండలంలోని పన్నూరు మరియు వల్లాయపాలెం రెండు గ్రామాలల్లో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలనుసరించి వ్యవసాయ ,అనుబంధ శాఖల ఆధ్వర్యంలోపొలం బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరిగిందని మద్దిపూడి మండల వ్యవసాయ అధికారి సి హెచ్ వెంకటేష్ తెలిపారు.వ్యవసాయ అధికారి వెంకటేష్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ పొలం బడి పిలుస్తుంది కార్యక్రమం వల్ల క్షేత్రస్థాయిలోనే అవగాహనతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు.పన్నూరు మరియు వల్లాయపాలెం గ్రామాలల్లో క్షేత్రస్థాయిలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కంది పంటలల్లో రైతులకు పొలం బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి, ప్రస్తుత అధిక వర్షాల దృష్ట్యా పొలాల్లో నీరు నిల్వ ఉండాకుండా ఎప్పటికి అప్పుడు నీరు తీసివేయాలనియు ఒక లీటర్ నీటికి పోటాషియం నైట్రైట్ 10 గ్రాములు పిచికారీ చేసుకోవాలని మరియు ఎండు తెగులు ఎక్కువ సోకే అవకాశం ఉన్నందున ఒక లీటర్ నీటికి ఒక గ్రామ్ కార్బన్ డిజైమ్ కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు. అనంతరం కంది మరియు ఇతర పంటల చీడ పీడ తగు నివారణ చర్యలు కరపత్రాలను పంపిణీ చేశారు. రబీ 2024 సీజన్ సంబందించిన శనగ విత్తనాలు కొరకు ముందుగా రైతు సేవా కేంద్రం వద్ద గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్లు చేత రిజిస్ట్రేషన్ చేయించుకొగలరని తెలిపారు.అలాగే వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు వారు కూడా సంబందించిన సమాచారం రైతులకు అవగాహనా చేశారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకుడు కె రవిచంద్రరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వెంపులూరు పుల్లయ్య గౌడ్‌కు నివాళులు



**(షణ్ముఖ వెలుగు, పొదలకూరు, అక్టోబర్ 17)**

పొదలకూరు మండలం మర్రిపల్లిలో సీనియర్ నాయకులు, టీడీపీ మండల మాజీ అధ్యక్షులు, రాపూరు ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ వెంపులూరు పుల్లయ్య గౌడ్ చిత్రపటానికి గురువారం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పుల్లయ్య గౌడ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలుగుదేశం పార్టీకి పుల్లయ్య గౌడ్ అందించిన సేవలు ఎనలేనివని, ఆయన మరణం తీరనిలోటని సోమిరెడ్డి పేర్కొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, వెలిగండ్ల, అక్టోబర్ 17)**




వాల్మీకి మహర్షి జయంతి వేడుకలును వెలిగండ్ల మండల పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి, కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, మాజీ డీసీఎంస్ చైర్మన్ భీరం వెంకటేశ్వర్లురెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులువాల్మీకి సంఘ నాయకులు మీనిగా కాశయ్య, శ్రీనివాస్ నాయక్,నల్లబోతుల నాగరాజు, జిల్లా ఎస్సీసెల్ అధికార ప్రతినిధి సలోమాన్ రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు మోటాటి సుబ్బారెడ్డి, బొప్పారాజు లక్ష్మీనారాయణ, పోకల పుల్లారెడ్డి,ముత్తిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,కొండు శ్రీనివాసులు రెడ్డి,దారెడ్డి సుబ్బారెడ్డి,పాప కోటిరెడ్డి, తిరుపతయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామాయపట్నం, పెదపట్టపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 17)
మండల పరిధిలోని రామాయపట్నం, పెదపట్టపుపాలెం గ్రామంలో గురువారం మండల వ్యవసాయ అధికారిని బి తిరుమల జ్యోతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్షాలు పడి నార్లు పోసుకోవడానికి తీసుకోవలసిన తగు జాగ్రత్తలు గురించి వివరించడం జరిగింది. వ్యవసాయానికి కావలసిన ఎరువులను రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉంచుతామని తెలియజేయడం జరిగింది. రైతులు లిక్విడ్ పెలిలైజర్ అయినా నానో యూరియా, నానో డిఏపి వాడుకోవాలని వాటి సామర్థ్యం గురించి, డ్రోన్ టెక్నాలజీ గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని బి. తిరుమల జ్యోతి గ్రామ వ్యవసాయ సహాయకులు పి. చరణ్ సాయి రైతులు పాల్గొన్నారు. చాకిచెర్లలో సామాజిక తనిఖీ కొరకు ఈ- క్రాప్ లిస్ట్ డిస్ప్లే పెట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు యం . యోగేష్ బాబు, చాకిచెర్ల రైతులు పాల్గొన్నారు.

## నేడు, రేపు మాగుంట పర్యటన ఇలా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 17)
ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పర్యటన వివరాలను ఎంపి కార్యాలయ సిబ్బంది గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 18వ తేదీ ఉదయం 11 గంటలకు మంగళగిరి టిడిపి కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పార్లమెంటు సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసనసభ్యులతో జరిగే సమావేశంలో పాల్గొంటారన్నారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో వుంటారన్నారు. 6 గంటలకు ఒంగోలులో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. 7 గంటలకు ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. తదుపరి 19వ తేదీ ఉదయం 8 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో వుంటారన్నారు. 11 గంటలకు ఒంగోలులో జరుగు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 1 గంట నుంచి మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

## తండ్రి, కూతురు కోసం వెతుకులాట





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 17)
ఉలవపాడు మండల పరిధిలోని రామాయపట్నం గ్రామానికి చెందిన బిల్లా కిషన్, అతని కుమార్తె ఆనంది జాస్మిన్ అను వారు ఈ నెల 11వ తేదీ సాయంత్రం సమయంలో బజారుకు వెళ్తానని చెప్పి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. అప్పటినుండి బిల్లా కిషన్ భార్య మౌనిక చుట్టుపక్కల గ్రామాలలో వారి గురించి వెతికి వారి ఆచూకీ దొరకనందున గురువారం ఉలవపాడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసిందని ఎస్ఐ కె అంకమ్మ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## షేక్ షరీఫ్‌కు మాతృవియోగం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 17)
టీడీపీ మైనార్టీ సెల్ వెంకటాచలం మండల అధ్యక్షులు షేక్ షరీఫ్ కు మాతృవియోగంకలిగింది.కసుమూరులో షరీఫ్ తల్లి జహీంాబీ భౌతికకాయానికి నివాళులర్పించారు సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టీడీపీ సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.షరీఫ్ కుటుంబ సభ్యులకు పరామర్శించారు.జహీరాబీ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని సోమిరెడ్డి తెలిపారు.

# నష్టపోయిన పంటను పరిశీలించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల







(షణ్ముఖ వెలుగు, పొదిలి, అక్టోబర్ 17)
అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను గురువారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ జైనులబ్దిన్ ఎమ్మెల్యేకు మండలంలో ఖరీఫ్ 2024 సీజనకు సంబంధించి ముఖ్యంగా కొండాయపాలెం, సుదనగుంట, మాదాలవారిపాలెం, పొదిలి గ్రామాలలో 1250 ఎకరాలలో సాగు చేశారని తెలిపారు. సరైన అదునులో వర్షాలు పడటం వలన పంట బాగా పండడం జరిగిందన్నారు. కానీ గత నాలుగు రోజులుగా కురిసిన అకాల వర్షాల వలన కోతకు సిద్ధమైన సజ్జ కంకులు బాగా తడవడం వలన మొలక రావడం, గింజ రంగు మారడం జరిగిందన్నారు. దాదాపుగా 1250 ఎకరాలలో పంట నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందని ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం నష్టపోయిన రైతులతో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వయంగా మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం వచ్చేటట్లు జాబితాను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపాలని మండల వ్యవసాయ అధికారిని ఎమ్మెల్యే ఆదేశించారు. కొండాయపాలెంలో దెబ్బతిన్న సజ్జ పంటను వ్యవసాయ ఉపసంచాలకులు సుబ్రహ్మణ్యేశ్వరరావు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, ఇతర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శివారు ప్రాంత ప్రజలకు సిపిఎం నగర కమిటీ బృందం పరామర్శ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 17)
నగరంలోని మదర్ తెరిసా కాలనీలో తుఫాను వర్షపు నీటి కారణంగా ఇళ్లల్లోకి వచ్చి వర్షం ద్వారా ఇల్లు అంతా తడిచిపోయిందని ఓపోస్తున్నారు. సిపిఎం పార్టీ ఒంగోలు నగర్ కమిటీ బృందం గురువారం మదర్ తెరిసా కాలనీలో వర్షపు నీరు తోటి బాధపడుతున్న నివాసం ఉంటున్న ప్రజల్ని సమస్యలు అడిగి తెలుసుకుంటూ గత మూడు రోజుల నుండి తుఫాన్ కారణంగా ఏ పనికి వెళ్లలేకపోయాము మరియు ఇంట్లోకి నీరు వచ్చి వర్షపు నీళ్ళు వచ్చే వంట కూడా చేసుకోలేని పరిస్థితుల్లో, తెచ్చుకున్న సరుకులు అయిపోయాయి కనీసం పునరావస్తే కల్పించలేకపోయారు మరియు రోడ్లు మీద చెరువు లాగా వర్షపు నీళ్ళు ఉన్నాయి, వెళ్ళగొట్టలేకపోవడం ఇంట్లో నీళ్లు రోడ్డుమీద నీళ్లతోటే ఒక పక్కన ఆకలితోటి ఇబ్బంది పడుతున్నామని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ తక్షణమే ప్రజాప్రతినిధులు, అధికారులు వర్షపు తుఫాన్‌కి గురైన కాలనీలో పరిశీలన చేస్తే నిలువ ఉన్న వర్షపు నీళ్లను వెళ్ళగొట్టాలా మరియు కాలనీలో ఉన్న వాసులకు ప్రతి ఇంటికి తగు చర్యలు చేపట్టాలని, 20 కేజీల బియ్యం, సరుకులు, రెమ్యూనిమేషన్ నష్టపరిహారం చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే విద్యుత్ అధికారులు కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలా, మీటర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఒంగోలు నగర కార్యదర్శివర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు, నగర నాయకులు ఎస్ డి హుస్సేన్, టి మహేష్, సభ్యులు ఆర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## షణ్ముఖ వెలుగు కథనం పై స్పందన





(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, అక్టోబర్ 17)
దొరవారిసత్రం మండల పరిధిలోని పూలతోట దళిత వాడలో కలుషితమైన త్రాగునీరు వార్తకు అధికార యంత్రాంగం స్పందించింది. పూలతోట పంచాయతీలో త్రాగునీటి బావి వర్షాలకు కలుషితమైంది అన్న విషయం తెలుసుకున్న ఆర్డబ్ల్యూఎస్ ఏఇ ఉమామహేశ్వరి ,పంచాయతీ కార్యదర్శి సుధీర్ త్రాగునీటి బాయిని పరిశీలించారు. నీళ్లను తనిఖీల నిమిత్తం ల్యాబ్‌కు పంపించి అక్కడే ఉన్న బోరును పరిశీలించారు.ఏఇ ఉమామహేశ్వరి మాట్లాడుతూ త్రాగునీటికి సంబంధించి దొరవారిసత్రం మండలంలో ఏ పంచాయతీలో భయపడాల్సిన అవసరం లేదని త్రాగునీటి విషయంలో ప్రభుత్వం సకాలంలో స్పందిస్తుందని తెలియజేశారు. గ్రామాల్లో త్రాగునీటి మోటార్లకు ఏ చిన్న సమస్య ఏర్పడిన వెంటనే పంచాయతీ కార్యదర్శి కి లేదా నాకు తెలియపరచాలని వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ పంచాయతీ లోని అన్ని గ్రామాలకు తొందరలో శానిటేషన్ మరియు బ్లీచింగ్ చెపిస్తామని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ రమేష్ సచివాలయం ఏ ఎన్ ఏమ్ మహాలక్ష్మి ఆశ వర్కర్ వినోదిని మహిళా పోలీస్ మంజుల ఏమ్ ఎల్ హెచ్ పి జ్ఞానేశ్వరి ,అగ్రికల్చర్ అసిస్టెంట్ రచన వాటర్ టెస్టెయింగ్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గిద్దలూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన గిద్దలూరు టీడీపీ శ్రేణులు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, అక్టోబర్ 17)
గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, వాల్మీకి సోదరులు "వాల్మీకి మహర్షి" చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు మాట్లాడుతూ యువగలంలో నారా లోకేష్ వాల్మీకి సోదరులను గుర్తించి అధికారంలోకి రాగానే వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని హామీ ఇచ్చిన మాట ప్రకారమే అధికారికంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా జయంతి వేడుకలు జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, ముత్తుముల అశోక్‌రెడ్డికు గిద్దలూరు నియోజకవర్గ వాల్మీకి సోదరుల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, వాల్మీకి నాయకులు నల్లబోతుల శ్రీనివాసులు, నల్లబోతుల అశ్విన్ కుమార్, మండ్ల రంగనాయకులు, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, ఎంవీ సాయి, పట్టణ కౌన్సిలర్ లొక్కు రమేష్, గుర్రం దానియేలు, పందిటి రజిని బాబు, షేక్ అహమ్మద్ బాషా, ఏలిశెట్టి వెంకటప్ప, నిమ్మకాయల శేఖర్, అబ్బు ఓబయ్య, మోడీగారి కృష్ణ, పల్లె పుల్లారెడ్డి, రాబర్ట్, మద్దిలేటి, సాగనబోయిన శ్రీనివాసులు, జిల్లెల్ల సంపత్‌రెడ్డి, పసుపుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నదిలో కొట్టుకుపోయిన యువకుడు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, అక్టోబర్ 17)
గుండ్లకమ్మ నదిలో ఈత కోసం దిగిన గంగిశెట్టి బ్రహ్మనాయుడు (31) అనే వ్యక్తి ప్రవాహంలో కొట్టుకుపోయారు. ఇటీవల కురిసిన వర్షాలకు నదిలోకి ప్రవాహం పెరిగింది. ఈ నేపథ్యంలో గురువారం తన స్నేహితులతో కలిసి మద్దిపాడు మండలం రాచవారిపాలెం గ్రామంలో ఈత కోసం బ్రహ్మనాయుడు నదిలోకి దిగారు. ఈ క్రమంలో అతడు ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు స్థానిక రెవెన్యూ అధికారులు తెలిపారు. గాలింపు చర్యలు చేపట్టామన్నారు. మృతునికి భార్య మౌనిక, కుమారుడు సిద్ధార్థ వర్మ ఉన్నట్లు చెప్పారు. వర్షాల వల్ల నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు ఎవరూ ఈత కోసం నదిలోకి దిగవద్దని అధికారులు సూచించారు.

# పురంలో అక్రమాల తొలగింపునకు రంగం సిద్ధం

- ఆర్టీసీ డిపో నుండి పులసుబ్బయ్య కాలనీ వరకు రహదారిపై ఉన్న అక్రమాల తొలగింపునకు అధికారులు శ్రీకారం
- 90 మంది అక్రమ దారులకు నోటీసులు జారీచేసిన మున్సిపాలిటీ అధికారులు
- మూడు రోజుల్లో చర్యలకు ఉపక్రమించనున్న అధికారులు
- మార్కాపురం పట్టణ అభివృద్ధికి సహకరించాలని అధికారుల విజ్ఞప్తి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, అక్టోబర్ 17)
మార్కాపురం పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య ఎక్కువైతున్నందున రహదారుల సమస్య వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజురోజుకు మార్కాపురం పట్టణంలో జనాభా పెరుగుతున్న కొద్దీ దానికి అనుగుణంగా వాహనాల సంఖ్య కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతున్నది. ఈ ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి అదే విధంగా మార్కాపురం పట్టణాన్ని అభివృద్ధి చేయటానికి మున్సిపల్ అధికారులు ప్రణాళికలు అమలు చేస్తున్నారు. దీనిలోని భాగంగానే మార్కాపురంలో ఆర్టీసీ డిపో నుండి పూల సుబ్బయ్య కాలనీ వరకు రహదారిపై కాలువకు ఇరువైపులా ఉన్న దాటి వచ్చిన అక్రమ దారులను తొలగించేందుకు అధికారులు చర్యలు ఉపక్రమించారు. ఈ నేపథ్యంలో మార్కాపురం పట్టణంలో ఉన్న అక్రమ దారులు సుమారు 90 మంది ఇప్పటికే గుర్తించి నోటీసులు జారీ చేశారు. మార్గపురంలో ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిన మున్సిపాలిటీ అధికారులు. రహదారికి ఇరువైపులా అనేక దుకాణాలు, వ్యాపారస్తులు, కాలువలు ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేశారు, అందువల్ల మార్కాపురం పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువ ఉన్నందున ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. నూతనంగా వచ్చిన మున్సిపల్ కమిషనర్ ఆక్రమించి బిల్డింగులు షాపులు రోడ్డుకి ఇరువైపులా ఆక్రమించిన బిల్డింగులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మార్కాపురం అభివృద్ధి చెందాలంటే రాజకీయ జోక్యాలు దూరంగా ఉండాలని అన్నారు. ఇలా ఆక్రమించి కట్టడం వల్ల వర్షాకాలంలో కాలవలు, చెరువుల నీరు రోడ్లపై కొచ్చి పట్టణ ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారు అన్నారు. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుని పట్టణ అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. పట్టణంలో ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలి చెల్లించని ఎడల చర్యలు తీసుకుంటామని తెలిపారు.







# ఇక అభివృద్ధి పనులపై దృష్టి పెడతాం





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 17)

## ఆత్మకూరు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా
## నాయకులు, కార్యకర్తల సూచనలతో అభివృద్ధి పనులు
## పార్టీ సభ్యత్వ నమోదులో కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలి
## రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా సీఎం సరికొత్త పాలసీలను తీసుకొస్తున్నారు
## పారదర్శకంగా మద్యం, ఉచిత ఇసుక పాలసీలు
## ఆత్మకూరు రూరల్, ఏఎస్ పేట మండలాల నాయకులతో
## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

గడిచిన మూడు నెలలుగా గత ప్రభుత్వ తప్పులను సరిదిద్దుకుంటూ, అప్పుల భారాన్ని భరిస్తూ... రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామని, ఇక నుంచి అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం నెల్లూరు నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు రూరల్, అనుసముద్రంపేట మండలాల పార్టీ ముఖ్య నాయకులతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించిన మంత్రి, ఆత్మకూరు నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ సభ్యత్వ నమోదుపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తల సూచనలు, సలహాల మేరకు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తామని చెప్పారు. రాష్ట్రంలో ఐదు నియోజకవర్గాలను సభ్యత్వ నమోదుకు ముఖ్యమంత్రి ఎంపిక చేసి అబ్జర్వర్లను నియమించారని,అందులో మన ఆత్మకూరు నియోజకవర్గం ఎంపిక కావడం మనందరికి గర్వకారణంగా మంత్రి చెప్పారు. ప్రతి ఒక్క కార్యకర్త కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్ల పార్టీ సభ్యత్వానికి 100 రూపాయలు ఆన్లైన్ లో చెల్లించాలని, సభ్యత్వం పొందిన ప్రతి ఒక్క కార్యకర్త సంక్షేమానికి పార్టీ భరోసాగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. అన్ని మండలాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి సభ్యత్వాన్ని పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు.

### ఆత్మకూరు అభివృద్ధికి పెద్దపీట
### చకచకా అభివృద్ధి పనులు

ఆత్మకూరు నియోజకవర్గంలో రాబోయే ఐదేళ్లలో పరిశ్రమలు, ఇరిగేషన్ ప్రాజెక్టుల ఏర్పాటు, వివిధ రెసిడెన్షియల్ కళాశాలల ఏర్పాటు, స్కిల్ కళాశాల ఏర్పాటు, నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గొప్ప సంకల్పంతో పనిచేస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఆత్మకూరులో ఈ ఏడాది నుంచి బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ప్రారంభిస్తున్నామని చెప్పారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఆలయాల మరమ్మతులకు 5 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తామని, నాయకులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆలయాల అభివృద్ధికి ముందుకు రావాలన్నారు. రూ 50 వేల లోపు ఆదాయం ఉన్న ఆలయాల్లో ధూప దీప నైవేద్యాలకు రూ 10వేలు ఈ నెల నుంచి మంజూరు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులను మొదలుపెట్టనున్నామని, నాయకులందరూ గ్రామాలకు అవసరమైన అభివృద్ధి పనులను సూచించాలని చెప్పారు. అలాగే మండలానికి ఒకటిన్నర కోటి రూపాయలు సీసీ రోడ్లకు ఉపాధి హామీ పనులు మంజూరయ్యాయని చెప్పారు.

అదనంగా మరో ఒకటిన్నర కోటి రూపాయలు నిధులను కూడా మంజూరు చేయించేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి వివరించారు. రూ. 5 కోట్లతో మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు కూడా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు మంత్రి చెప్పారు. ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ ల పై చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. అలాగే రేషన్ షాప్ దుకాణాల్లో కూడా అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఆత్మకూరులోని నారంపేట ఇండస్ట్రియల్ పార్కులో పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామని, ఇందులో స్థానిక యువత పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మంత్రి చెప్పారు. తన అభ్యర్థన మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలోని ప్రతి మండలానికి 50 గురుకులాలను మంజూరు చేశారని చెప్పారు. జిల్లాలో ఎంతో ప్రసిద్ధి చెందిన అనుమసముద్రంపేట దర్గాను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ఎం ఫరూక్ దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే ప్రత్యేక ప్రణాళిక రూపొందించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు.

### రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి
### సరికొత్త నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం

రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమిస్తున్నారని మంత్రి చెప్పారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సరికొత్త నిర్ణయాలు తీసుకుంటున్నారన్న మంత్రి, పారదర్శకంగా టెండర్ల ద్వారా లాటరీ పద్ధతిలో మద్యం షాపులను కేటాయించామన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా సరికొత్త మద్యం పాలసీని తీసుకొచ్చి పేదవాడి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన అన్ని బ్రాండ్ల మద్యాన్ని క్వార్టర్ బాటిల్ రూ.99 కే అందుబాటులో ఉంచుతున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి ఇండస్ట్రియల్ పాలసీని ప్రవేశపెట్టారన్నారు. ఉచిత ఇసుక విధానాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నామని, ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లు ఉన్నవారు వ్యక్తిగత అవసరాలకు ఉచితంగా ఇసుకను తీసుకెళ్లవచ్చు. ఏ అధికారి కూడా అడ్డుకోరు. ఎవరైనా అడ్డుకుంటే వారిని సస్పెండ్ చేస్తామని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఆత్మకూరు అభివృద్ధితోపాటు జిల్లా సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాల్లో కూడా కార్యకర్తలు అందరూ భాగస్వామ్యం కావాలని మంత్రి పిలుపునిచ్చారు. అనంతరం సభ్యత్వ నమోదు ప్రక్రియపై పార్టీ పరిశీలకులు కార్తీక్ పార్టీ నాయకులకు వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు బుల్లెట్ రమణ,సుఖవాసి శ్రీనివాస్, బొల్లినేని గిరి నాయుడు, స్థానిక నాయకులు బొల్లినేని గిరినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు కష్టకాలంలో అండగా నిలుస్తోంది

సీఎం సహాయనిధి

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, అక్టోబర్ 17)

అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స చేయించుకున్న అద్దంకి నియోజకవర్గానికి చెందిన 8మందికి వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి గొట్టిపాటి రవికుమార్ సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 9,15,344 చెక్కులను లబ్ధిదారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ అందజేశారు.

# మాజీ సర్పంచ్, టీడీపీ నాయకులు వేలూరు చంద్రయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి తిరునాళ్లు



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, అక్టోబర్ 17)

తిరుపతి జిల్లా తడ మండలం కాదలూరు పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వేలూరు చంద్రయ్య ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి తిరునాళ్లు అంగరంగ వైభవంగా శనివారం జరిగాయి. విద్యుత్ దీపాలతో, డిజె సౌండ్ సిస్టంతో, కోలాటాలతో భజనలతో, అత్యంత వైభవంగా జరిగాయి. ఈ తిరునాళ్లకు ముఖ్యఅతిథిగా సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ దంపతులను, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, మాధవ నాయుడు లను వేలూరు చంద్రయ్య దగ్గరుండి అత్యంత ఘనంగా మంగళ వాయిద్యాలతో, కేరళ డ్రమ్స్ తో, పూల వర్షాల నడుమ అత్యంత ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుణాళ్లకు ఆహ్వానించారు. తిరునాళ్లకు ఆహ్వానించి గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేపించి తీర్థప్రసాదాలు అందజేశారు. పై కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాదలూరు తెలుగు యువ నాయకుడు మధు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

# భారీ వర్షాల పునరుద్ధరణ పనుల పై సమీక్ష



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, అక్టోబర్ 17)

నేడు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో అన్ని విభాగాల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో అనేక ప్రభావిత ప్రాంతాలలో ఏర్పడిన నష్టానికి, పునరుద్ధరణ పనులకు అంచనాలు వేసి, ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించు విషయమై నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఈ.ఈ., ఎలక్ట్రికల్ రూరల్ ,నగర ఈ.ఈ. లు, ఆర్ అండ్ బి ఈ.ఈ., పంచాయతీ రాజ్ ఈ.ఈ. ఆర్డబ్ల్యూఎస్ ఈ.ఈ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో టీడీపీ నేత మృతి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, అక్టోబర్ 17)

మార్కాపురం ఎస్వీకేపీ కళాశాల వద్ద రహదారిపై రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్లు ఢీకొన్న ఈ ఘటనలో మార్కాపురం పట్టణానికి చెందిన కూరపాటి రాజశేఖర్ (సామేల్) అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడికి గాయాలయ్యాయి. స్థానికంగా జరిగే ఓ శుభకార్యానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగింది. విషయం తెలుసుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డి సామేల్ మృతదేహాన్ని పరిశీలించి ఆయనకు నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# పామూరు పంచాయతీ ఈవోను కలిసిన ఎంపీటీసీ డాక్టర్ ఆకుపాటి



(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 17)

పామూరు పంచాయతీ కి ఇటీవల బదిలీలో భాగంగా నూతన ఈవోగా జీవి అరవింద డ్యూటీలో జాయిన్ అయ్యారు అందులో భాగంగా ఈవోను పామూరు పట్టణ రెండవ ఎంపీటీసీ డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మర్యాదపూర్వకంగా గురువారం పంచాయతీ కార్యాలయం నందు ఈవోకు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నీరు కట్టు రసూల్ వార్డ్ నెంబర్ ఆవుల నారాయణ పుప్పాల రామ్మూర్తి ఇండ్ల నరసింహులు షేక్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు

# ఉలవపాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 17)



మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నందు తెలుగు విభాగం మరియు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ ఆటవికుడైన రత్నాకరుడు వాల్మీకి మహర్షిగా మారిన వృత్తాంతాన్ని వివరించారు. తెలుగు అధ్యాపకుడు వై సుధాకర బాబు మాట్లాడుతూ ఆదికవి వాల్మీకి మహర్షి రచించిన రామాయణ కావ్య ప్రాశస్త్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లకు శంకుస్థాపన

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, అక్టోబర్ 17)

పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద..కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సారథ్యంలో ఉలవపాడు మండలం ఉలవపాడు పంచాయతీలోని కృష్ణా నగర్, వరదాయమ్మ కాలనీ ఏరియాలో గురువారం రూ.39.33 లక్షల రూపాయలతో నూతన సిమెంట్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు పంచాయతీ సర్పంచ్ విజయమ్మ ఎంపీటీసీ దార్ల యలమందమ్మ, ఓగుపోయిన యానాది, అమ్మనబ్రోలు రమేష్, బడితల సాంబయ్య, తొట్టెంపూడి మాల్యాద్రి, బొడ్డు ప్రసాద్,ఏజేస్, కె శ్రీరాములు, ఇతర నాయకులు, పంచాయతీ సెక్రెటరీ వీరయ్య పాల్గొన్నారు.





# కేతు వారి వివాహ వేడుకల్లో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





(షణ్ముఖ వెలుగు, పామూరు, అక్టోబర్ 17)

పామూరు పట్టణంలోని స్థానిక ఎన్జీవో కాలనీలో ఉన్నటువంటి కేతు వేణుగోపాల్‌రెడ్డి ద్వితీయ కుమార్తె వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్గు నరసింహ రెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి జయరాం రెడ్డి యారవ శ్రీనివాసులు బోల్ల నరసింహారావు , టిడిపి నాయకులు జనసేన నాయకులు పాల్గొన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com